

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 22, ఏప్రిల్ 2026 | 16 పేజీలు





## విద్యార్థులు అన్ని అంశాల్లో అవగాహన కలిగి ఉండాలి : కలెక్టర్ స్నేహశబరీష్

2లో

# వేసవి క్రీడా శిబిరాలు



- ఈనెల 24 నుంచి జూన్ 7 వరకు నిర్వహణ
- 14 సంవత్సరాల లోపు బాల బాలికలు అర్హులు
- శిబిరాల నిర్వహణకు నిధులు విడుదల
- శిబిరాల నిర్వహణకు క్రీడల శాఖ అధికారుల చర్యలు

2లో

విద్యార్థులకు వేసవి సెలవులు ఈనెల 24 నుంచి ఇవ్వనున్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఇప్పటికే వేసవి సెలవులు ప్రకటించారు. జూన్ 1న ప్రభుత్వ జూనియర్ కాలేజీలు వేసవి సెలవులు అనంతరం పున ప్రారంభం కానున్నాయి. పాఠశాలలు జూన్ 12న పున ప్రారంభం కానున్నాయి. వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా అనవసరపు వ్యాపకాలు పెట్టుకోకుండా ఉండేందుకు క్రీడల్లో శిక్షణ ఇచ్చేందుకు గాను వేసవి క్రీడా శిబిరాలను నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

# కాంగ్రెస్ పార్టీలోకి మోహన్ రెడ్డి



2లో

## ఆహ్వానించిన సీఎం రేవంత్

మహదేవపూర్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త : జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మం డలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామీ దేవ స్థానం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భం గా సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాళేశ్వరం విచ్చేశారు.

## మూడవ రోజుకు చేరుకున్న భద్రకాళి భద్రేశ్వర్ల కళ్యాణ బ్రహ్మోత్సవాలు



భక్తులతో కిటకిటలాడిన భద్రకాళి దేవాలయం

ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు మంగళవారం నాటికి మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 0400 గంటలకు నిత్యాహ్నికం నిర్వహించి చతుస్థానార్చన జరిపి ఉదయం అమ్మవారిని మకర వాహనం పై సాయంకాలం చంద్రప్రభ వాహనం;పై ఊరేగింపు జరిపారు. భవసాగరంలో కొట్టుమిట్టాడుతున్న జీవులను కోరికలు పట్టి పీడిస్తూంటాయని మకర వాహనం మీద సేవిపంబడుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల ఈ సంసార సాగరం నుండి తరింపబడతామని 16లో...




# వేసవి క్రీడా శిబిరాలు

**ఈనెల 24 నుంచి జూన్ 7 వరకు నిర్వహణ**

**14 సంవత్సరాల లోపు బాల బాలికలు అర్హులు**

**శిబిరాల నిర్వహణకు నిధులు విడుదల**

**శిబిరాల నిర్వహణకు క్రీడల శాఖ అధికారుల చర్యలు**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** విద్యార్థులకు వేసవి సెలవులు ఈనెల 24 నుంచి ఇవ్వనున్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఇప్పటికే వేసవి సెలవులు ప్రకటించారు. జూన్ 1న ప్రభుత్వ జూనియర్ కాలేజీలు వేసవి సెలవులు అనంతరం పున ప్రారంభం కానున్నాయి. పాఠశాలలు జూన్ 12న పున ప్రారంభం కానున్నాయి. వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా అనవసరపు వ్యాపకాలు పెట్టుకోకుండా ఉండేందుకు క్రీడల్లో శిక్షణ ఇచ్చేందుకు గాను వేసవి క్రీడా శిబిరాలను నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వేసవి క్రీడా శిబిరాల నిర్వహణకు ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు నిధులు కూడా విడుదల చేసింది. క్రీడా శిబిరాలను నిర్వహించేందుకు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో ఈ శిబిరాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ నెల 24 నుంచి జూన్ 7 వరకు వివిధ క్రీడల్లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు శిక్షణ ఇస్తారు. నిధులను కూడా విడుదల చేయడంతో క్రీడల శాఖ అధికారులు క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో పలు చోట్ల శిక్షణ శిబిరాలకు అనుమతిచ్చారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు గాను వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు ఈనెల 23 లోపు దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. 24 నుంచి శిక్షణ శిబిరాలు ప్రారంభమవుతాయి. కోకో, వాలీబాల్, తైక్వాండో, అథ్లెటిక్స్, కబడ్డీ, తదితర క్రీడల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారు. ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు, తిరిగి సాయంత్రం ఐదు గంటల నుంచి 7 గంటల వరకు వివిధ క్రీడల్లో శిక్షణ ఇస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే 14 సంవత్సరాల లోపు పిల్లలు క్రీడల్లో పాల్గొనవచ్చు. విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇచ్చేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు పూర్తి వివరాలతో దరఖాస్తులు చేసుకోవాలి. క్రీడా వివరాలు, గ్రామం, ప్రదేశం తదితర వివరాలతో ఈనెల 23 లోగా జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. ఒక్కొక్క శిక్షణ ఇచ్చే వారికి ఐదు వేల రూపాయల చొప్పున 10 మందికి 50 వేల రూపాయలు ఇవ్వనున్నారు. మిగిలిన 10 వేల రూపాయలు ప్రథమ చికిత్స, సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ఖర్చు చేస్తారు. ఈ శిక్షణా శిబిరాలు విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయి. క్రీడల్లో నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఉపయోగపడతాయి. తద్వారా జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు, వారిలో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు క్రీడా శిబిరాలు ఉపయోగపడతాయని సంబంధిత శాఖ అధికారులు అంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వము వేసవి క్రీడా శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు క్రీడల్లో నైపుణ్యాలు పెంపొందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈ వేసవి క్రీడా శిబిరాలను ఈనెల 24 నుంచి ప్రారంభం కానున్నాయి. లలిత కళలపై విద్యార్థులకు ఈనెల 26 నుంచి 45 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. నృత్యం, పేరిణి నృత్యం, ఆర్ట్, క్రాఫ్ట్, తబలా, మ్యూజిక్, కోలాటం, డ్రాయింగ్, తదితర అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణలో పాల్గొనే ఉత్సాహం కలిగిన విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 20 రూపాయలు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు 50 రూపాయలు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలి. దరఖాస్తు చేసే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆయా పాఠశాలల నుండి స్టడీ, కండక్ట్ సర్టిఫికెట్లతోపాటు ఆధార్ కార్డు తీసుకొని రావాలని బాల భవన్ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి సెలవుల్లో బోర్ కొట్టకుండా సమయాన్ని వృధా చేసుకోకుండా ఉండేందుకు గాను ఈ శిక్షణ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయి.





## విద్యార్థులు అన్ని అంశాల్లో అవగాహన కలిగి ఉండాలి : కలెక్టర్ స్నేహశబరీష్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

విద్యార్థులు విద్యతో పాటు అన్ని అంశాల్లో అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా స్థానిక పత్తిపాకలోని మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ కిచెన్ క్లీనింగ్, శానిటేషన్, హెల్త్ ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, పరిసరాల పరిశుభ్రత, హెల్మెట్‌వాడకం, సీట్‌బెల్టు రోడ్డు భద్రత, డ్రగ్స్ నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్య ద్వారానే క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని, పట్టుదలతో, ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని అదేవిధంగా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం, సమయానుకూలంగా పుస్తకాలు చదువాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల విడుదలైన ఇంటరీడ్మియెట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. రోడ్డుభద్రత, డ్రగ్స్‌నివారణ సామాజిక అంశాలపై నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారిని అభినందించారు. ప్రభుత్వం అన్ని విద్యాసంస్థలో కామన్ డైట్ మెనూ ప్రవేశపెట్టి పిల్లలందరికి రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్యంగా ఉంటూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు విద్యను అభ్యసించడం కోసం ఏర్పాట్లు చేయాలన్నారు. అదేవిధంగా పిల్లలకు భోజనం సిద్ధం చేసే సిబ్బందికి షెడ్యూల్ ప్రకారం వైద్యపరీక్షలు నిర్వహించి అట్టి నివేదికలను సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జెడ్పీ సీఈవో పురుషోత్తం, కళాశాల ప్రిన్సిపల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి మోహన్ రెడ్డి

**-కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి..**

**మహదేవపూర్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామీ దేవస్థానం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాళేశ్వరం విచ్చేశారు.

**-సర్పంచ్ మోహన్ రెడ్డికి సీఎం చేత కండువా ధారం..**

సరస్వతి ఘాట్‌లోని హెలిప్యాడ్ వద్ద కాళేశ్వరం సర్పంచ్ వెన్నపు రెడ్డి మోహన్ రెడ్డిని ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరిచయం చేశారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి మోహన్ రెడ్డి మెడలో కాంగ్రెస్ కండువా వేసి, సాధారణంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం స్థానికుల్లో మంచి చర్చనీయాంశంగా మారింది.

**-త్వరలో భారీ సభ..అధికారిక చేరిక ప్రకటన..!**

సమాచారం ప్రకారం మేరకు త్వరలో అనుచరులు, కార్యకర్తలతో కాళేశ్వరంలో భారీ సభ ఏర్పాటు చేసి, ఐటీ మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాళేశ్వరం సర్పంచ్ మోహన్ రెడ్డి అధికారికంగా కాంగ్రెస్‌లో చేరనున్నట్లు సమాచారం. దేవస్థానం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన ఈ ఆహ్వానం స్థానిక రాజకీయాల్లో కొత్త ఆలోచనలకు దారితీస్తోంది. ఈ సందర్భంగా గ్రామంలో ఉత్సవ సాంస్కృతిక వాతావరణం నెలకొని ఉంది. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఐఐటి జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఐఐటిజేఈఈ మెయిన్స్ 2026 ఫలితాలలో జాతీయ స్థాయిలో శ్రీచైతన్య విద్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించారనీ విద్యాసంస్థల చైర్మెన్ చైర్మన్ రమేశ్ రెడ్డి తెలిపారు..మంగళవారం కరీంనగర్ శ్రీచైతన్య కళాశాలలో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన వివరాలు వెల్లడించారు... అందులో యం.సిరిచందన 143వ ర్యాంకు, టి. సాయి సిరి 164, యం.శ్రీసంజన 1008, కె. అభినవ్ 1141, నిఖిల్ 2010, కీర్తన 5699, సిహెచ్ కీర్త న7074, యం. శ్రీరాంరెడ్డి 14515, భూక్య శ్రీవిద్య 15870, గుగ్లవత్ యోగేశ్వర్ 17557, గుగ్లవత్ పల్లవి 19745 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్ పరీక్షకు హాజరు అయిన వారిలో 50శాతం మంది విద్యార్థులు ఐ.ఐ.టి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించడంలో శ్రీచైతన్య మరో సంచలనం సృష్టించిందన్నారు. అనునిత్యం పర్యవేక్షణతో పాటు జేఈఈ మెయిన్స్ పరీక్ష నిర్వహించే వరకు శ్రీచైతన్య విద్యార్థులలో అత్మస్థైర్యం నింపడంతోనే ఇంతటి ఘన విజయం సాధించగలిగామన్నారు. శ్రీచైతన్య విద్యార్థులు ఐఐటి,మెయిన్స్ లో సీట్లు సాధించడంలో తమ సత్తా చాటారనీ తెలిపారు. రాబోయే అడ్వాన్స్ పరీక్షలో కూడా జాతీయ స్థాయిలో విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి ప్రతిష్టాత్మక ఐఐటిలో సీట్లు సాధిస్తారని విశ్వసిస్తున్నామనీ తెలిపారు.. మెయిన్స్ 2026 లో అత్యున్నత ర్యాంకులు సాధించిన శ్రీ చైతన్య అణిముత్యాలను,వారి తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. ప్రతి ముగ్గురిలో ఇద్దరిని అడ్వాన్న్ కు క్వాలిఫై అయ్యేలా తీర్చిదిద్దిన ఘనత శ్రీచైతన్యదే అన్నారు. ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా,పరోక్షంగా తోడ్పడిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి,డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్,ఎజియం శ్రీనివాస్,అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## రంగయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు



దేవరుప్పుల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

కామ్రేడ్ రాపాక రంగయ్య మృతి ప్రజాఉద్యమాలకు తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. రోడ్డు ప్రమాదంలో మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు రాపాక రంగయ్య గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించారు. ఈ సందర్భంగా ఆయన పార్థివ దేహంపై రమేష్ సిపిఎం జెండాను కప్పి నివాళులర్పించారు. అనంతరం రంగయ్య భార్య సరోజన, కుమార్తె స్వాతి, కుమారులు క్రాంతి, కిరణ్‌లను పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ, రైతుసంఘం నాయకులు కాసర్ల మాధవరెడ్డి, సింగరాజుపల్లి గ్రామసర్పంచ్ కొండ ఊర్మిళ మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి దాసగానీ బిక్షపతి, మాజీ సర్పంచ్ గోపాల్‌దాస్ మల్లేష్, కొంగరి రాములు, సిపిఎం నాయకులు మేడకృష్ణ, నాయకులు సురేష్, చుక్కారాములు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మేడ యాదగిరి, మడుపల్లి యాదగిరి, రాపాక నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిద్దులగుట్టపై సిద్దేశ్వరస్వామి గిరిప్రదక్షిణ



బచ్చన్నపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలపరిధిలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం, స్వయంభూ సిద్ధులగుట్ట సిద్ధేశ్వరస్వామి ఆలయగిరి ప్రదక్షిణ నేడు (బుధవారం) అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, ఆలయ కార్యనిర్వహణ అధికారి చిందం వంశీ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెలా నిర్వహించే ఈ గిరిప్రదక్షిణకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. రేపు ఉదయం ప్రత్యేక పూజల అనంతరం భక్తులు నామస్మరణతో గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేస్తారని వివరించారు. సిద్ధేశ్వర స్వామివారి కృపకు పాత్రులు కావడానికి భక్తులు, శివ భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ గిరి ప్రదక్షిణను జయప్రదం చేయాలని ఆయన కోరారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ వారు తగిన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.

## జనగణన విధుల్లో దాస్యం కృష్ణ అరుదైన రికార్డు



బచ్చన్నపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

దేశ భవిష్యత్తును నిర్ణయించే జనాభా గణన సర్వేలో వివిఎస్ఆర్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాస్యం కృష్ణ అరుదైన గుర్తింపు పొందారు. ప్రతీ పదేళ్లకు ఒకసారి నిర్వహించే ఈ సర్వేలో ఆయన వరుసగా నాలుగవసారి ఎన్యూమరేటర్‌గా ఎంపికయ్యారు. గతంలో 1991, 2001, 2011లో పాల్గొన్న ఆయన, 2027లో జరగబోయే 4వ విడత గణనలోనూ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, మండల బాధ్యులు సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డిఆయనను అభినందించారు. దేశ నిర్మాణంలో కీలకమైన ఈ ప్రక్రియలో 4వ సారి భాగస్వామి కావడం సంతోషంగా ఉందని కృష్ణ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



కొడకండ్ల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

కొడకండ్ల మండలంలోని ఏడునూతుల గ్రామంలోని అంగన్వాడీ సెంటర్-3లో మంగళవారం అంగన్వాడీ టీచర్ దోర్ణం ఉమారాణి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పట్టాభిషేకం నిర్వహించి, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామసర్పంచ్ మురారి శెట్టి ఉమారాణి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను అభినందించారు. అంగన్వాడీ సూపర్వైజర్ సరళ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్‌శౌరెడ్డి పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల భవిష్యత్తు విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలపాత్ర ఎంతోముఖ్యమని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు.

## పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలి



దేవరుప్పుల, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

గర్భిణీలు, బాలింతలు చిన్నారులు పోషకవిలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ వడ్లకొండ సావిత్రి అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండలంలోని పొట్టిగుట్ట తండా అంగన్వాడీకేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం జరగగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రి స్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలో పిల్లలకు నర్సరీ, ఎల్‌కెజి, యూకేజీ పిల్లల వయస్సుల వారిగా చదువు అందిస్తామన్నారు. టైమ్ టేబుల్ ప్రకారం, మంచి అలవాట్లు, ఆట, పాట, పూర్వగణితం, సృజనాత్మకత, బడికి సంసిద్ధత వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పిలల్లకు, తల్లులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నామని ఆమె వెల్లడించారు. అన్ని అంగన్వాడి కేంద్రాల పిల్లలకు ఉచిత యూనిఫామ్‌తో పాటు ప్రిస్కూల్, ఆట వస్తువులు అందిస్తున్నామన్నారు. కార్యక్రమనికి స్కూల్‌టీచర్ వినోద, పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, అంగన్వాడీ టీచర్లు ఎల్లమ్మ, అనిత, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :

జిల్లా యువజన, క్రీడలశాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24 నుంచి జూన్ 07 వరకు 14సం॥ లోపు వయసు కలిగిన బాలబాలికలకు ప్రాముఖ్యత కలిగిన కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, వాలీబాల్, బాస్కెట్ బాల్, ఇతర క్రీడలనందు వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లాయువజన, క్రీడలఅధికారి కె.కోదండ రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణప్రాంతాల్లో వేసవి క్రీడాశిక్షణ శిబిరాలు నిర్వహించుటకు ఉత్సాహవంతులైన వ్యాయమ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, జాతీయ క్రీడాకారుల నుంచి దరఖాస్తులు కోరారు. పట్టణప్రాంతాల్లో వేసవి క్రీడాశిక్షణ శిబిరాలను నిర్వహించుటకు వీసీ ఎండీ, ఎస్ఏటీజీ, హైదరాబాద్ వారు సూచించిన ఫీజుచెల్లించిన క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావున, జిల్లాలోని ఉత్సాహవంతులైన వ్యాయమ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, జాతీయక్రీడాకారులు వారు నిర్వహించదలిచిన క్రీడావివరములు, గ్రామము, ప్రదేశము తెలియజేస్తూ పూర్తి వివరాలతో తమదరఖాస్తులను జిల్లా యువజన, క్రీడల కార్యాలయములో ఈనెల 23వ తేదీలోపు దరఖాస్తులను ఐడీఓసీ, రూమ్ నెం.ఎస్15లో అందజేయగలరని, ఇతర వివరాలకు 9182552593 నంబరులో సంప్రదించగలరని విజ్ఞప్తి చేశారు.

## నేరాలు-దారుణాలు

## అనుమానస్పదంగా యువకుడు మృతి

ఖానాపురం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



అనుమానస్పదంగా యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని పాఖాలలో గిరకతాడి చెట్ల ప్రాంతంలో సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నర్సంపేట గ్రామానికి చెందిన వల్లెపుదాసు సిద్దార్థ(19) కాలేజిలో ఎగ్జామ్ ఫీజు కడుతానని సోమవారం ఇంటినుంచి వెళ్లిన వ్యక్తి సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో చుట్టు పక్కల వెతికినా కనిపించలేదని వారి స్నేహితులతో బర్త్‌డే పార్టీకి వెళ్లాడని తెలిసిందని కుటుంబ సభ్యులు తెలిపారు. పాఖాలలో గిరికతాడు చెట్టు ప్రాంతంలో బుడుగు సమీపంలో మృతి చెందాడని సమాచారం పోలీసులకు రాగా ఆ వ్యక్తి సిదార్థ అని పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతుని తల్లి వల్లెపుదాసు అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

## జేఈఈ మెయిన్స్‌లో ఆల్ ఇండియా 313 ర్యాంక్ సాధించిన రుత్విక్

నెక్కొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త



మండలంలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన వడ్డే హరికృష్ణ కుమారుడు వడ్డే రిత్విక్ జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆల్ ఇండియా313 ర్యాంకు సాధించడంతో పలువురు పెరిక కుటుంబ సభ్యులు రిత్విక్ ను అభినందించారు. రిత్విక్ జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఆల్ ఇండియా 313 సాధించడం చాలా ఆనందంగా ఉందంటూ రిత్విక్ తండ్రి వడ్డే హరికృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. వడ్డే హరికృష్ణ స్వగ్రామమైన నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో రిత్విక్ జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా 313 ర్యాంక్ సాధించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. రిత్విక్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి కూడా కష్టపడి ఇష్టంగా చదవాలని చంద్రుగొండ పెరిక కుటుంబ అధ్యక్షుడు దాసరి సంపత్ అన్నారు. అనంతరం పలువురు రిత్విక్ ను ఫోన్ ద్వారా అభినందించారు

## ఐకేపీ కొనుగోలు కేంద్రం తనిఖీచేసిన అడిషనల్ కలెక్టర్

చిల్పూర్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్లకొనుగోలు కేంద్రాన్ని మంగళవారం అడిషనల్ కలెక్టర్ బెన్షాలోమ్ సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరికి అందుబాటులో ఐకేపీ సభ్యులు అందుబాటులో ఉండాలన్నారు. రైతులకు ఏ గ్రేడ్ వచ్చేవిధంగా తాలు, తెమాశాతం లేకుండ చూడాలని తెలిపారు. అనంతరం ఎంఆర్ఓ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా మండలంలో ఉన్న గ్రామపంచాయతీల ప్రజలకు సహకరించాలని పేర్కొన్నారు. వారికి అందుబాటులో ఉంటు ప్రజల పనులు తక్షణమే చేసేవిధంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ రాజేందర్, ఏపీఎం పిట్టల నరేందర్, ఐకేపి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మొదటి దశ జనగణన శిక్షణలో స్టీల్ ప్లేట్ల వాడకం

-పర్యావరణ స్పృహకు నిదర్శనం..

-ప్లాస్టిక్ ప్లేట్లకు పూర్తి నిషేధం..

స్టీల్ ప్లేట్లతో అవగాహన కార్యక్రమం



**మహదేవపూర్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** 2027 జనాభా గణన మొదటి దశ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న శిక్షకులకు భోజన సదుపాయంలో ప్లాస్టిక్ ప్లేట్లను పూర్తిగా నిషేధించి, స్టీల్ ప్లేట్లను వాడడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. శశికాంత్ జ్ఞాపకార్థం స్టీల్ ప్లేట్ల విరాళం రిటైర్డ్ ఉపాధ్యాయులు మాణిక్యం శంకరయ్య కుమారుడు కీర్తిశేషులు శశికాంత్ జ్ఞాపకార్థం స్టీల్ ప్లేట్లను విరాళంగా అందజేశారు. ఈ చొరవ పర్యావరణ సంరక్షణకు మార్గదర్శకంగా నిలిచింది. ప్లాస్టిక్ ప్లేట్లు ఆరోగ్యానికి హానికరమని, వేడి అన్నం, కూరలు వంటి వేడి పదార్థాలు ప్లాస్టిక్ ప్లేట్లలో వేస్తే, ప్లేట్ ఉపరితలం నుండి లక్షలాది సూక్ష్మ ప్లాస్టిక్ కణాలు పాలీస్టిరీన్, పాలీప్రొపైలిన్, శినిగి, బిస్ఫినాల్, థాలేటులు వంటి విషపూరిత రసాయ నాలు ఆహారంతో కలిసి శరీరంలోకి ప్రవేశిస్తాయన్నారు. ఇవి హార్మోన్ల పనితీరును దెబ్బతీస్తాయి. పురుషుల్లో ఆండ్రోజెన్‌లను తగ్గించి, సంతా నోత్పత్తి సమస్యలు, గుండె జబ్బులు వచ్చే రిస్క్‌ను పెంచుతాయన్నారు. ప్లేట్లలోని మెలమైన్ మూత్రంలోకి విడుదలై, ఎక్కువ కాలం తక్కువ మోతాదులో తీసుకున్నా కిడ్నీలో రాళ్ళు, కిడ్నీ ఫెయిల్యూర్ ప్రమాదం ఉందన్నారు. పేగు, గుండెకు దీర్ఘకాలిక నష్టం ప్లాస్టిక్ నుండి వచ్చే మైక్రోప్లాస్టిక్స్, రసాయనాలు మానవ పేగు కణాలను విషపూరితంగా చేసి, సెల్ మెంబ్రేన్‌ను దెబ్బతీస్తాయన్నారు. మైటోకాండ్రియా పనితీరు తగ్గుతుందన్నారు. ఫలితంగా దీర్ఘకాలంలో పేగు దెబ్బతినడం, గుండెకు ప్రమాదం జరుగుతుందన్నారు. పిల్లలు, గర్భిణులు, నవజాత శిశువులపై ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందన్నారు. 2000 స్టీల్ ప్లేట్లు అందు బాటులో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించే ఉద్దేశంతో మహదేవపూర్‌లో ప్లేట్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ బ్యాంకులో సుమారు 2000 స్టీల్ ప్లేట్లు అందుబాటులోకి తీసుకురాబోతున్నారని తెలిపారు. ఎన్‌జీసీ ఉపాధ్యాయులు మడక మధు మాట్లాడుతూ.. భవిష్యత్తులో గ్రామంలో ఏ కార్యక్రమం జరిగినా ఈ ప్లేట్ బ్యాంకు నుండి ప్లేట్లు తీసుకొని, కార్యక్రమం అనంతరం శుభ్రపరచి తిరిగి జమ చేయాలని సూచించారు. ఎన్‌జీసీ ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..''ఇంట్లో వాడే ప్లాస్టిక్ కవర్లను ప్లాస్టిక్ బాటిళ్లలో నిల్వ చేస్తే నేల కాలుష్యాన్ని నివారించవచ్చు అని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహదేవపూర్ సర్పంచ్ హసీనాబానో విచ్చేసి వారు స్టీల్ ప్లేట్లను శిక్షకులకు అందజేశారు. ప్లేట్ బ్యాంకు ఏర్పాటుకు రూ.5000/ విరాళంగా అందించారు. ఫీల్డ్ ట్రైనర్ బిల్లా రఘునాథ రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

-మహదేవపూర్ సీడీపీఓ ఆర్.రాధిక రెడ్డి

-ఎడపల్లి అంగన్‌వాడీలో ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం..







**మహదేవపూర్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** మహదేవపూర్ మండలం ఎడపల్లి అంగన్వాడీ సెంటర్‌లో మంగళవారం పోషణ పక్వాడ్ కార్యక్రమం, గ్రాడ్యుయేషన్ డే వైభవంగా జరిగింది. మహదేవపూర్ సీడీపీఓ ఆర్.రాధిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారై మాట్లాడారు. వెయ్యి రోజుల ప్రాముఖ్యత, బాల్యవ్యవస్థ ప్రారంభ దశ, తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. గ్రామంలోని పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా అంగన్వాడీ సెంటర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి గర్భిణీ రక్తహీనతతో బాధపడకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఐరన్, కాల్షియం టాబ్లెట్లు క్రమం తప్పకుండా వాడి ఆరోగ్యవంతమైన శిశువును ప్రసవించాలని ఆమె తెలిపారు. అలాగే ప్రతి కిషోర బాలిక అంగన్వాడీలో ఇచ్చే పల్లిపట్టీలు వాడి రక్తహీనత నివారించాలని సలహా ఇచ్చారు. స్థానిక ఆహార పదార్థాలు, చిరుధాన్యాలతో వివిధ వంటకాలు తయారు చేయడంపై అవగాహన కల్పించారు. జంక్, ప్యాకెట్ ఆహారాల వల్ల కలిగే హానిల గురించి వివరించారు. విహెచ్‌ఎస్‌ఎన్‌డీ సమయంలో పిల్లల అభివృద్ధి మైలురాళ్ళు, సంరక్షణపై అంగన్వాడీ టీచర్లు తల్లిదండ్రులకు అవగాహన నిర్వహించారు. ప్రీస్కూల్, గ్రాడ్యుయేషన్ కార్యక్రమాలు ప్రీస్కూల్ ఆవశ్యకత గురించి వివరించారు. పిల్లలకు ప్రీస్కూల్ అసెస్మెంట్ కార్డులు పంపిణీ చేశారు. పాఠశాల సంసిద్ధత కోసం ఆక్టివిటీలు చేపట్టారు. గ్రాడ్యుయేషన్ డే వైభవంగా జరిగింది. సూపర్వైజర్ స్పందన 1000 రోజుల ఆవశ్యకత, ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలకు తగిన అవకాశాలు కల్పించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమని, మొదటి రెండు సంవత్సరాల్లో ఇంటి దగ్గర అవకాశాలు కల్పించాలని చెప్పారు. ప్రథమ్ ఫౌండేషన్ సమ్మయ్య మేళాలో భాగంగా పిల్లల అసెస్మెంట్ నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఒ ఆర్.రాధిక రెడ్డి, సూపర్వైజర్ స్పందన, ప్రథమ్ సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి, స్కూల్ టీచర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ రఘు జన్మదిన వేడుకలు

విజయవంతమైన స్వచ్ఛంద రక్తదాన శిబిరం

ప్రభుత్వాసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ

అభాగ్యులకు బిర్యానీ ప్యాకెట్ల వితరణ

**మెట్ పల్లి డివిజన్ , ప్రభాతవార్త :** నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఆయన జన్మదినం సందర్భంగా పట్టణంలోని రాధ్యా బ్లడ్ బ్యాంక్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అందులో పాల్గొని రక్తదానం చేశారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్కడ చికిత్స పొందుతున్న వారికి పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీతో కలిసి పలువురు అభాగ్యులకు బిర్యానీ పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్, నాయకులు నల్ల వెంకటేష్, చెట్లపల్లి దేవేందర్ గౌడ్, కాస రాజన్న, రమేషన్న, యువ నాయకులు సోమిడి ప్రశాంత్, మారంపల్లి రోషన్, బొండెల మినాంక్, జంగం మున్నా, పొట్ట ఆదర్శ్, దిలారి లక్ష్మీ నరసింహ, హర్ష రాజ్, కల్లెడ జీవన్, బాద రాజు, మణి సాకేత్ తదితరులు పాల్గొన్నారు.






## బోర్లగూడెంలో ఘనంగా పోషణ పక్వాడ్

-ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ ధరంసింగ్

-గర్భిణీలకు ఇప్పపువ్వు లడ్డుల పంపిణీ..

-చిన్నారికి అన్నప్రాసన నిర్వహణ



**మహాముత్తారం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో 'పోషణ పక్వాడ్' కార్యక్రమాన్ని మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ అజ్మీరా ధరంసింగ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం సీడీపీఓ రాధికా రెడ్డి, సూపర్వైజర్ నిహారికల ఆదేశాల మేరకు సాగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడుతూ..మహిళలు గర్భధారణ సమయం నుండే ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించి, హిమోగ్లోబిన్ శాతాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. శిశువు పుట్టిన వెంటనే ఇచ్చే ముర్రుపాలు బిడ్డలో రోగనిరోధక శక్తిని పెంచుతాయని, పుట్టినప్పటి నుండి మొదటి ఏడాది కాలాన్ని గోల్డెన్ డేస్(బంగారు రోజులు)గా గుర్తించాలని పేర్కొన్నారు. అలాగే ఆహారంలో చిరుధాన్యాలను నానబెట్టి, మొలకెత్తిన తర్వాత తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

-ప్రత్యేక ఆకర్షణగా ఇప్పపువ్వు లడ్డులు....

ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ సిబ్బంది గర్భిణీ స్త్రీలకు పోషకాలతో కూడిన 'ఇప్పపువ్వు లడ్డులను' అందజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ అజ్మీరా ధరం సింగ్ చేతుల మీదుగా కొండరి రాకేష్-ప్రత్యూష దంపతుల కుమారుడు రియన్ష్‌కి ఘనంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెన్నపురెడ్డి సాంబం, స్థానిక హైస్కూల్ హెడ్ మాస్టర్, అంగన్‌వాడీ ఆయాలు, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యాసంగి వరి ధాన్యం సేకరణపై అధికారులతో సమీక్ష సమావేశం

యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశం

**నల్గొండ టౌన్ ఏప్రిల్ 21, ప్రభాత వార్త:** నల్లగొండ పట్టణంలోని ఇందిరా భవన్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, అడిషనల్ కలెక్టర్ మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి యాసంగి వరి ధాన్యం సేకరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు జరపాలని అధికారులను ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాలకు అవసరమైనన్ని లారీలను వెంటనే ఏర్పాటు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం ఎక్కువగా వచ్చే గ్రామాల్లో అదనపు లారీలను అందుబాటులో ఉంచాలని, రైతులు రోడ్లపై ధాన్యం పోయకుండా అవసరమైతే ఫంక్షన్ హాళ్ల వద్ద కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో నిర్ణీత సమయంలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నల్లగొండ నియోజకవర్గంలో సుమారు 2.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఐటీడీఏ చెంతనే అడవి నిప్పు

**వన్యప్రాణుల తప్పని ముప్పు...**

**అటవీశాఖ అధికారులకి కలగదా కనువిప్పు...**

**ఫారెస్ట్ ఫైర్స్ పై పట్టింపేదని ప్రజల ప్రశ్న...**

**అగ్గికి అడవి బుగ్గి అవుతున్నా మొనమేల సార్...?**

**అటవీశాఖ నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయానికి, అటవీశాఖ అధికారి కార్యాలయానికి కూతవేటు దూరం లోనే అడవి అగ్నికి ఆహుతి అవుతోంది. కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఈ అగ్ని ప్రమాదం క్రమంగా విస్తరిస్తూ అడవిని బుగ్గి చేస్తున్నా, అటవీశాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడవిలో ఎండిన ఆకులు, పొదలు అగ్నికి ఆహుతి అవడంతో మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఈ ఘటనతో వన్యప్రాణులు ప్రాణ భయంతో పరుగులు తీస్తుండగా, కొన్ని జంతువులు మంటల్లో చిక్కుకునే ప్రమాదం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. ముఖ్యంగా పక్షులు, చిన్న జంతువులు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటవీశాఖ కార్యాలయం సమీపంలోనే ఈ ప్రమాదం చోటు చేసుకున్నప్పటికీ, తక్షణ చర్యలు తీసు కోవడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అడవి కాలిపోతుంటే చూసే వారు లేరా?", ఫారెస్ట్ ఫైర్స్ పై పట్టింపే లేదా?" అంటూ ప్రజలు నిలదీస్తున్నారు. ప్రతి ఏడాది వేసవి కాలంలో అటవీ అగ్ని ప్రమాదాలు సంభవిస్తుండటం సహజమే అయినప్పటికీ, ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమవడం వల్లే ఇలాంటి ఘటనలు తీవ్రంగా మారుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఫైర్‌లైన్లు ఏర్పాటు చేయడం, పర్యవేక్షణ పెంచడం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు మేల్కొని, అగ్నిని అదుపులోకి తీసుకురావడంతో పాటు వన్యప్రాణులను రక్షించే చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, నిర్లక్ష్యానికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





# ములుగు వార్త

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వెంకటాపురం ప్రభాత వార్త,



వెంకటాపురం మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని వేణు ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన పాయం రమణ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 2,11,500 విలువగల చెక్కులను ఆరుగురు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పాయం రమణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు, కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వాళ్లకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని వేణు, ములుగు జిల్లా కార్యనిర్వాహక సభ్యులు మద్దుకూరి ప్రసాద్, మంచర్ల బిక్షపతి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ హామీకి కార్యరూపం

**మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ.**

**రాయినిగూడెం, దో మేడ గ్రామాలకు చెందిన 25 మంది మహిళలకు లబ్ధి....మంత్రి సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఇచ్చిన హామీ మేరకు, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు మంత్రి సీతక్క కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. మంగళవారం ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరం ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో రాయినిగూడెం గ్రామానికి చెందిన పది మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., దాత చంద్రమోహితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ శనివారం ములుగు మండలం రాయినిగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో స్థానిక మహిళలు తమ సమస్యను విన్నవించారని తెలిపారు. కుట్టు మిషన్ నేర్చుకున్నప్పటికీ మిషన్లు లేకపోవడంతో ఉపాధి పొందలేక ఇబ్బంది పడుతున్నామని, కుట్టు మిషన్లు అందిస్తే ఉపాధి దొరుకుతుందని వారు కోరారని చెప్పారు. వెంటనే స్పందించిన మంత్రి సీతక్క రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ సహాయ సహకారంతో రాయినిగూడెం గ్రామానికి చెందిన పది మంది మహిళలకు, మంగపేట మండలం దోమేడ గ్రామానికి చెందిన 15 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ నిధులను అభివృద్ధి పనులకు కేటాయించడంతో పాటు మహిళల స్వయం ఉపాధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పేద మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు విస్తరాకుల తయారీ యంత్రాలు, గ్లాసుల తయారీ యంత్రాలు, కుట్టు మిషన్లు వంటివి దాతల సహకారంతో అందిస్తున్నామని వివరించారు. సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి కుట్టు మిషన్లను విరాళంగా అందించిన రోటరీ క్లబ్ ప్రతినిధి చంద్రమోళి, ఇతర దాతలకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీడబ్ల్యూఓ ప్రేమలత, రోటరీ క్లబ్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నాయీబ్రాహ్మణులు ఆత్మగౌరవ పోరాటాలకు సిద్ధం కావాలి,

**క్షౌర వృత్తిలోకి కార్పొరేట్ ఆగమనాన్ని అడ్డుకోవాలి,**

**.నాయి బ్రాహ్మణ ములుగు జిల్లా అధ్యక్షుడు జంపాల రవీందర్.**



**ప్రభాతవార్త వాజేడు** తెలంగాణ నాయీబ్రాహ్మణ సంఘం వాజేడు మండల మహాసభ మంగళవారం చెరుకూరు లో ముక్కెర నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథి గా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంఘాలు ఒకే సంఘంగా మారవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఆదివత్యాలకోసం సంఘాలను విభజించడానికి ఇది రాజకీయ పార్టీ కాదు అనేవిషయం అర్థం చేసుకోవాలని సూచించారు. హక్కులు, ఆత్మగౌరవ భవణాలు సాధించుకోక పోవడానికి కారణం కూడా అనేక సంఘాలుగా ఉండడమే అన్ని అన్నారు. ఐక్యం కావడానికి త్వరలో ములుగు జిల్లా కేంద్రంగా జరిగే మహాసభ వేదిక కావాలని అందరు అన్ని సంఘాల రాష్ట్ర నాయకులు సిద్ధం కావాలని కోరారు. సకలసామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటా అనే నినాదం తో ముందుకు సాగవలసిన అవసరం ఉంది అన్నారు. ఇంకా అనేక హక్కులు సాదించుకునే దిశగా పోరాటాలకు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. మండల అధ్యక్షుడు గా సిరిమర్తి మల్లికార్జున్, కార్యదర్శిగా ముక్కెర రాజశేఖర్, ఎనుకున్నారు. ఈ సమావేశంలో ముక్కెర నాగేశ్వరావు, బద్దెల సత్య నారాయణ, ఎం నాగేశ్వరావు, ధాగం మధు, డి రాంబాబు, యస్ వెంకటేశ్వర్లు, ఎం సమ్మయ్య, యస్ అరుణ్, బి శ్రీకాంత్, డి, విష్ణువర్ధన్ రావు, పాల్గొన్నారు.

## ఆశ్రిత నందన్ మృతి బాధాకరం

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండల కేంద్రానికి చెందిన ఇరుగు శ్రావణ్‌మమత ల 4సంవత్సరాల కుమారుడు అశ్రిత్ నందన్ పసి బాలుడు అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని, ఈ ఘటన ప్రతి ఒక్కరి హృదయాలను కలచివేసిందని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పోరిక కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కిరణ్ స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు ఈరుగు శ్రావణ్ ఇంటికి వెళ్లి బాలుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. ఇంకా జీవితాన్ని సరిగా చూడకముందే నందన్ ఈ లోకాన్ని విడిచిపెట్టడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విషాదంలో మునిగిపోయిన చిన్నారి తల్లిదండ్రులను పరామర్శించిన ఆయన, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కన్నబిడ్డను కోల్పోవడం ఎంతటి వేదనో మాటల్లో చెప్పలేం. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలి. మీకు మేమంతా అండగా ఉంటాం" అంటూ భరోసా ఇచ్చారు. బాధలో ఉన్న ఆ కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబంలో ఉన్న ఇద్దరు కుమార్తెల్లో ఒక్కరికి 10వ తరగతి వరకు తన విద్యా సంస్థ లో పూర్తి ఉచిత విద్యను అందిస్తానని హామీ ఇచ్చారు. వారి భవిష్యత్తుకు తాను అండగా ఉంటానని తెలిపారు. ఈ ఘటనకు కారణమైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయక చిన్నారి ప్రాణం తీసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్ట కూడదని, వారికి కఠిన శిక్ష పడాలని అన్నారు. బాలు ఆత్మకు శాంతి చేకూరాలని, తల్లి దండ్రులకు ఈ దుఃఖాన్ని భరించే మనోధైర్యం ప్రసా దించాలని పోరిక కిరణ్ కుమార్ ప్రార్థించారు. అదేవిధంగా ఎన్టీఆర్ కాలనిలో నంబురి శేషమ్మ 80సం" ఇటీవలే మరణించగా ఆమెకు నివాళులర్పించారు వారి కుటుంబానికి 2 వేల రూపాయల సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహ నాయక్, గ్రామ అధ్యక్షుడు అక్కినపల్లి రమేష్, మాజీ సర్పంచ్ భూక్య దేవనాయక్, వార్డ్ మెంబర్ అజ్మీరా స్వ ప్నసీనియర్ నాయకులు పెండం హేమాద్రి, బొల్లం శివ, కంపాటి వెంకట కృష్ణ, మునగాల వెంకన్న, కీర్తి రవి, ఇంద్ర రెడ్డి, లింగ రెడ్డి, సాదిక్, అమరారావు గాంధీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

## దశలవారీగా అన్ని గ్రామాల్లో ఏర్పాటు. మంత్రి సీతక్క.



**మంగపేట ఏప్రిల్21, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని మల్లూరు, మంగపేటలో ప్రజా దర్బార్ కార్యక్రమం వినతుల వెల్లువేత్తయి. మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ లక్ష్యయం మహిళా సంఘాలకు 60 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు గ్రామ పంచాయతీ నిధుల దుర్వి నియోగంపై కఠిన చర్యలు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దశలవారీగా అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు. మల్లూరు, మంగపేటలో నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించిందన్నారు. మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ లక్ష్యయమని, మహిళా సంఘాలకు 60 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామని, గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి స్పష్టం చేశారు. మంగళవారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారిని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి దర్శించుకున్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక..లో భాగంగా మంగపేట మండలం మల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్.. కార్యక్రమంలో చుంచుపల్లి, కొత్త మల్లూరు, మల్లూరు, నరసింహసాగర్, శనగకుంట ఆవాసం, పూరేడుపల్లి గ్రామాల ప్రజల నుంచి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలిసి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం మంగపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మంగపేట, కమలాపూర్, బోర్ నర్సాపూర్, కోమటిపల్లి, కొత్తూరు, మోట్లగూడెం, తొండ్యాల లక్ష్మీపురం గ్రామాల ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. స్థానిక గ్రామాల్లోని సమస్యలు, అవసరమైన అభివృద్ధి పనులు, ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వినియోగ వివరాలను మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సభలను సక్రమంగా నిర్వహించి, గ్రామ ప్రజలకు అవసరమైన, అందరికీ ఉపయోగపడే అభివృద్ధి పనులకు మాత్రమే నిధులను వినియోగించాలని, గ్రామ సభ అనుమతి లేకుండా నిధులను దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని మంత్రి సీతక్క అధికారులను హెచ్చరించారు. మల్లూరు ప్రజా దర్బార్‌లో 130, మంగపేటలో 210 దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వినూత్నంగా స్థానిక గ్రామాల సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే సంకల్పంతో ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వంతో పాటు అధికారులు గ్రామ ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, నూతన పెన్షన్ల మంజూరు, ఉచిత విద్యుత్, పోడు భూముల పట్టాలు, పలు రెవెన్యూ సమస్యలపై అర్జీలు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన దరఖాస్తులను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని, పెన్షన్లు, ఇందిరమ్మ గృహాలు, ఇతర సంక్షేమ పథకాలకు వచ్చిన దరఖాస్తులపై ఫీల్డ్ విజిట్ చేసి అర్హుల జాబితాలను సిద్ధం చేయాలని ఆదేశించారు.



అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, జూన్ 2వ తేదీ నుంచి నూతన పెన్షన్లను మంజూరు చేస్తామని, రెవెన్యూఅటవీ అధికారుల సమన్వయంతో పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తాగునీటి సరఫరా సాధ్యంకాని గుత్తి కోయ ఆవాసాల్లో ప్రత్యేక వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీరు అందించాలని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారతే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందని, మహిళా సంఘాల సభ్యులకు 60 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు మంజూరు చేశామని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఐకేపీ సెంటర్ల ద్వారా మహిళా సంఘాలకు ఆదాయం చేకూరుతోందని, మహాలక్ష్మి పథకం ద్వారా కోట్లాది మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని విని యోగించుకుని ఆర్థికంగా నిలదొక్కు కుంటున్నారని, రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు చీరల పంపిణీ పూర్తి చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లక్ష మందికి పెన్షన్లు మంజూరు చేశామని, జూన్ 2వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి, కార్యదర్శుల ద్వారా పరిశీలించి అర్హులకు కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ నిధులను తాగునీరు, విద్యుత్ బిల్లుల చెల్లింపు, డ్రైనేజీ పనులు, మోటార్ల రిపేర్లు వంటి గ్రామ అవసరాలకు వినియోగించాలని సూచించారు. ప్రతి రూపాయిని గ్రామ సభల ద్వారా పరిశీలించి, ఖర్చు చేసిన పనులకే బిల్లులు తీయాలని ఎంపీడీఓలను ఆదేశించారు. నిధుల దుర్వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని, సస్పెండ్ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. మంగపేట మండలం కమలాపూర్ గ్రామంలో బస్టాండ్ కావాలని గ్రామస్తులు త్వరగా వెంటనే స్పందించిన మంత్రి సీతక్క బస్టాండ్ నిర్మాణానికి అనువైన స్థలం ఉంటే వెంటనే వాటి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బస్టాండ్ గోదావరి పుష్కరాల వరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చూడాలని పేర్కొన్నారు. సుమారు రూపాయలు 70 కోట్ల రూపాయల నిధుల అంచనా తో మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని శాశ్వత ప్రతిపాదికన అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు



సిద్ధం చేస్తున్నామని, బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో ఉండే పుణ్యక్షేత్రాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి చేయాలని సంకల్పించుకున్నారని పేర్కొన్నారు.త్వరలోనే మంగపేట కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ బస్టాండ్ మార్కెట్ యార్డ్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్, భూ సమస్యలు తదితర అంశాలపై దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తామని, గ్రామస్థాయిలో పరిష్కారం కాని సమస్యల కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని, ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫోన్ నంబర్ల ద్వారా దరఖాస్తు స్థితిని తెలియజేస్తామని స్పష్టం చేశారు. అనంతరం రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో మంగపేట మండలం దోమెడ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని 15 మంది మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, కుట్టు మిషన్ల దాత చంద్రమోళి లతో కలిసి పంపిణీ చేశారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి ముందుగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కళ సారథ్థి కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆరు గ్యారెంటీ పథకాలపై కళా ప్రదర్శన చేశారు. మూఢ నమ్మకాలు, మత్తు పదార్థాల అలవాట్ల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేఖ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, డైరెక్టర్లు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

# దుర్గంధం వెదజల్లుతున్న కల్వర్ట్

## పట్టించుకోని పంచాయతీ సిబ్బంది

## సైడ్ కాలువ పై నిర్మాణాలను తొలగించి

## గాలికొదిలేసిన పంచాయతీ సిబ్బంది



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఏప్రిల్ 21 :** మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్ మెయిన్ రోడ్డు నందు గల కల్వర్ట్ నీటి నిలువలు చెత్తాచెదారంతో నిండి దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో రహదారిపై నడిచే పాదచారులు వ్యాపార సముదాయాల వారు ఇబ్బందులకు గురవుతున్నారు. గత ఐదు రోజుల క్రితం పంచాయతీ సిబ్బంది సైడ్ కాలువపై నిర్మాణాలను తొలగించి రోడ్డుపై పడవేసి గాలికొదిలేశారు. ఎంపీడీవో ఆదేశం మేరకు సైడ్ కాల్వ పై నిర్మాణాలను తొలగించి చెత్తతో నిండిన సైడ్ కాల్వ పూడిక పనులు చేపట్టినట్లు సిబ్బంది తెలిపినట్లు వ్యాపార సముదాయాల యజమానులు తెలిపారు. స్వయంగా ఎంపీడీవో ఆదేశించిన పనులే ఇలా ఉంటే మిగతా పనులు ఎలా ఉంటాయో అని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి . పంచాయతీ సిబ్బంది నామమాత్రపు పనులు చేపట్టి గాలికి వదిలేయడంతో అటువైపు వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. ఏది ఏమైనా స్వీట్ హౌస్ వద్ద నుండి రామాలయం మూల వరకు ఉన్నటువంటి సైడ్ కాల్వ పై నిర్మాణాలను తొలగించి సైడ్ కాలువ పూడిక పనులను చేపట్టి సైడ్ కాలువల మురికి నీరు యధావిధిగా ప్రవహించేటట్టు పనులు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు డిమాండ్ చేస్తున్నారు. పేరుకే మేజర్ గ్రామపంచాయతీ అని గ్రామంలోని మెయిన్ రోడ్డు సైడ్ కాలువల నిర్మాణాలు గతంలో సరిగా నిర్మించకపోవడం వల్ల ఎక్కడి నీరు అక్కడే ఉండడంతో దుర్గంధం వెదజల్లుతూ దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి అని ,పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నూతన నిర్మాణాలు సైడ్ కాల్వల పై నిర్మించకుండా తగు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు

# పోచపూర్ మినీ గురుకులంలో బాలికలకు ప్రవేశాలు ప్రారంభం

**ములుగు తాడ్వాయి ప్రభాతవార్త** తాడ్వాయి మండలం లోని పోచపూర్ మినీ గురుకుల బాలికల పాఠశాలలో 202627 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభ మయ్యా అని, జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ టి. హరి సింగ్ నాయక్, ప్రిన్సిపాల్ ఏ. కృష్ణవేణి తెలిపారు. ఏప్రిల్ 20 నుంచి మే 5, వరకు దర ఖాస్తులు తీసు కుంటున్నామని ఆమె అన్నారు. ప్రతి తరగతికి ఐదు సీట్లు ఉన్నాయని 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు మొత్తం 25 సీట్లు ఖాళీగా ఉన్నాయి.



వాటిలో 1వ తరగతిలో 5 సీట్లు, 2వ తరగతిలో 5,సీట్లు, 3వ తరగతిలో 5 సీట్లు, 4వ తరగ తిలో 5 సీట్లు, 5వ తరగతిలో 5సీట్లు ఉన్నాయి. 1వ తరగతిలో ప్రవేశానికి 6 సంవత్సరాలు నిండిన బాలికలు అర్హులు. తాడువాయి మండలంనుంచి విద్యార్థినులకు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని, స్థానిక మండల విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. దరఖాస్తు చేసుకునే వారు ఆధార్ కార్డు, జనన ధృవీకరణ పత్రం, కులం మరియు ఆదాయం సర్టిఫికెట్లు, 4 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు సమర్పించాలి. అర్హులైన విద్యార్థినులను డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేస్తారు. ఎంపికైన విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి, పుస్తకాలు, దుస్తులు తదితర అన్ని సౌకర్యాలు అందిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

# పెత్తనం కోసమే బీజేపీ కుట్ర

**మహిళ బిల్లుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలి**

**మాజీ ఎంపీపీ పాడి కల్పనాదేవి**



**పరకాల ఏప్రిల్ 21 (ప్రభాత వార్త )**

మోడి ప్రభుత్వానికి మహిళలపై చిత్తశుద్ది ఉంటే మహిళ బిల్లుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి అమలు చేయాలని మాజీ ఎంపీపీ పాడి కల్పనాదేవి ప్రతాప్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం తమ ఆధిపత్యాన్ని చాటుకునేందుకు డీలిమిటేషన్ బిల్లును ప్రవేశ పెట్టిందని అన్నారు. దీనికి మహిళ బిల్లును జోడిస్తూ ప్రవేశ పెట్టడం కుట్రలో భాగమే అని అన్నారు. మహిళల ఆధిపత్యాన్ని ఓర్వ లేక డీలిమిటేషన్ బిల్లుకు మహిళ బిల్లును లింకు పెట్టడం దుర్మార్గపు ఆలోచనే అని అన్నారు. డీలిమిటేషన్ బిల్లు వల్ల తక్కువ జనాభా ఉన్న దక్షి ణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని, ఆయా రాష్ట్రాలపై పెత్తనాన్ని చెలాయించేందుకు బీజేపీ డీలిమిటేషన్ బిల్లు పెట్టిందనిఅన్నారు. భవిష్యత్తులో జరిగే ప్రమాదాన్ని గుర్తించి తిప్పి కొట్టడంతో సీఎం రేవంత్ రెడ్డి పాత్ర అభినందనీయమని అన్నారు. పార్లమెంట్ లో వీగిపోయింది డీలిమిటేషన్ బిల్లు మాత్రమే అని మహిళ రిజర్వేషన్ బిల్లు కాదని అన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వానికి మహిళల పై చిత్తశుద్ది ఉంటే 2023లో ఆమోదించిన మహిళ రిజర్వేషన్ బిల్లుకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసి అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఇప్పుడు మహిళా రిజర్వేషన్, డిలిమిటేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయానికి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్ అమలు కోసం 40 సంవత్సరాల క్రితం నుంచే చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేశారు. అదే చిత్తశుద్ధి, అదే ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పంచాయతీరాజ్ 73వ ఆర్టికల్ ద్వారా రాజ్యాంగ సవరణ చేసి (1992) దేశంలోని మహిళలకు పంచాయతీల్లో రిజర్వేషన్లు అమలు చేసింది కాంగ్రెస్ పార్టీయేనని, దీని ద్వారా దేశంలోని సుమారు 15 లక్షల మంది మహిళలకు ప్రయోజనం చేకూరిందన్నారు. ఎస్సీ, ఎస్టీతో పాటు ఓబీసీలకు కూడా ఈ రిజర్వేషన్‌లో వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా మద్దతు తెలుపుతుందన్నారు. బీజేపీ ఆడుతున్న ఈ నాటకాన్ని ప్రజలు గమనించాలని, కేవలం ఎన్నికల లబ్ధి కోసమే బీజేపీ హైడ్రామా చేస్తోందని మండిపడ్డారు




# బాలికల ఆరోగ్య రక్షణకు కేజీబీవీలో హెచ్‌పీవీ టీకాలు

**ఆత్మకూర్, ప్రభాతవార్త ఏప్రిల్ 21.**



ఆత్మకూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. 14 సంవత్సరాల బాలికలకు గర్భాశయ ముఖద్వారా వచ్చే క్యాన్సర్‌ను నివారించేందుకు ఈ టీకాలను అందించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ స్పందన మాట్లాడుతూ, హెచ్‌పీవీ టీకా బాలికల ఆరోగ్య రక్షణలో కీలకమని తెలిపారు. ఈ టీకా ద్వారా భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ముప్పును తగ్గించవచ్చని పేర్కొన్నారు. తల్లిదండ్రుల అంగీకారంతో విద్యార్థినులకు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. అలాగే టీకా అవసరం, ప్రయోజనాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్పందన, ప్రిన్సిపాల్ వాసవి, ఏఎన్ఎం అశ్విని, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# హనుమాన్అర్ధమండల దీక్ష మాలధారణ

**పరకాల ఏప్రిల్ 21 (ప్రభాత వార్త )**



పరకాల మండలం మల్లక్కపేట శివారులో వెలిసిన శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయం లో మంగళవారం హనుమాన్ అర్ధ మండల దీక్ష వేసుకునే భక్తులకు ఆలయ పూజారి గురు స్వామి కాటూరి జగన్నాథ చార్య మాలధారణ వేశారు శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గురుస్వామి జగన్నాథ చార్య సమక్షంలో 21 రోజుల అర్ధ మండల హనుమాన్ మాల దీక్ష ప్రారంభం అయ్యాయి. మల్లక్క పేట శివారులో వెలసిన భక్తాంజనేయ స్వామి భక్తులు కోరిన కోర్కెలను తీర్చే స్వామిగా విరాజిల్లుతున్నారు. భక్తుల ప్రగాఢ నమ్మకం నాటి నుంచి పట్టణ, పరిసర గ్రామాల వాసులు ఆలయ అభివృద్ధిపై చర్యలు తీసు కున్నారు. దినదినాభివృద్ధి చెందుతూ భక్తుల పూజలనందుకుంటూ జగన్నాధచార్య ఆధ్వర్యంలో హన్ మాన్ మాలధారణ వేసుకునేందుకు భక్తులు ఈ ఆలయానికి అధిక సంఖ్యలో వస్తున్నారు. జగన్నాధ చార్య సమక్షంలో 21 రోజు మండల దీక్ష హనుమాన్ మాలాధారణ దీక్ష తీసుకున్న హనుమాన్ భక్తులు 21 రోజులు అర్ధ మండలం మాలధారణ వేసుకునే భక్తులు ముందుగా పేర్లు ను ఆలయం లో తెలియజేయాలని తెలిపారు. ప్రతి శనివారం, మంగళవారం ప్రత్యేక పూజలు ఆలయ ప్రత్యేకత హనుమాన్ మాలధారణ వేసుకున్న ఆలయం లోనే ఇరుముడి కట్టి శోభయాత్ర తో మల విరమణ కూడ ఇక్కడే జరుగుతుంది అని ఆయన అన్నారు. ఏటా హను మాన్ జయంతికి ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శరత్ చంద్ర, ఆలయ సిబ్బంది రమేష్, పరకాల పట్టణ, మండలంలోని భక్తులు పాల్గొన్నారు

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో శివాని విశ్వరూపం

**ఏప్రిల్ 21, ప్రభాతవార్త హన్మకొండ టౌన్**





:మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ సెషన్ 2 ఫలితాలలో వరంగల్ కు చెందిన శివాని జూనియర్ కాలేజీల విద్యార్థులు విజయ దుందుభి మోగించార ని శివాని కళాశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి అన్నారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల సందర్భంగా హనుమకొండ భీమారంలోని శివాని జూనియర్ కళాశాల ఆవరణలో కళాశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి స్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం అందరికీ సత్యమేనని కానీ సాధారణ విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం కేవలం శివానికే సాధ్యమని అన్నారు. మొన్న ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాలు నిన్న ప్రకటించిన ఇంటర్ ఫలితాలు మరియు నేడు ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారని ఆనందం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నామని నేడు ప్రకటించిన ఫలితాలలో కూడా గత చరిత్రను తిరగరాస్తూ 168 మందికి గాను 124 మంది జేఈఈ అడ్వాన్స్ కు క్వాలిఫై సాధించారని ఇంతటి అసాధారణ ఫలితాలను సాధించడానికి కృషి చేసిన విద్యార్థిని విద్యార్థులను అధ్యాపక బృందాన్ని శివాని కళాశాల కరస్పాండెంట్ టి స్వామి, ప్రిన్సిపల్స్ జి సురేందర్ రెడ్డి బి చంద్రమోహన్ డైరెక్టర్లు తాడగొని రాజు ఎన్ రమేష్ మురళీధర్ వి సురేష్ సంతోష్ రెడ్డి లు అభినందించారు

# భూమి పేదవాడికి ఆత్మగౌరవంతో సమానం'

**'నడికూడ, ఏప్రిల్ 21(ప్రభత వార్త):**

ప్రపంచ పుడమి తల్లి దినోత్సవ శుభాకాంక్షలు "భూమి పేదవాడికి ఆత్మగౌరవంతో సమానం" భూమి కొన్ని వేల సంవత్సరాల క్రితం ఏర్పడింది గా మనకు తెలుసు ఇలా ఏర్పడింది అనేదానికి ఖచ్చితమైన ఆధారాలు సామాన్యులుగా మనము చెప్పలేము ఈ భూమి అనేది ఈ విషయంలో ఒక గ్రహం సౌర కుటుంబంలో సూర్యుని నుండి మూడవ గ్రహంగా మనం చదువుకునే రోజుల్లో నుండి చెప్పుకుంటున్నాము ఈ గ్రహంలోనే మానవుడికి సమస్త జీవరాసులు జీవనం కొనసాగించడానికి అనుకూలమైన గ్రహం కొండలు గుట్టలు నీరుతో కూడిన మహాసముద్రాలు ఉన్నటువంటి గ్రహం ఈ భూమిని రైతుల దున్ని పంట పండిస్తారు అలాగే ఇది వారసత్వపు ఆస్తి మరి ముఖ్యంగా పేదవాడికి వారసత్వంగా ఆస్తి ఉండవచ్చు (ప్రభుత్వం ఇచ్చిన భూమి ఆస్తి) భూమిలో కొన్ని వేల సంవత్సరాలుగా ఉండిపోయిన వ్యర్థపదార్థాల ద్వారా భూమిలో ఖనిజాలను బొగ్గు బంగారం ఇనుము అనేక రకాలైన మానవజీవనానికి ఉపయోగపడే కనిజాలు లభించడం భూమి యొక్క ప్రత్యేకత భూమి పైన వ్యర్థాలు అనేకంగా పడవేస్తాము ప్లాస్టిక్ చెత్తాచెదారం వదవ ఇస్తాం భూమిపైన చెట్లు నాటడం ద్వారా ఆక్సిజన్ అలాగే చెట్ల ద్వారా వర్షాలు పడటానికి అవకాశం ఉంటుంది

**"భూమి ఎవరి చేతుల్లో ఉంది"**

అతి తక్కువ జనాభా ఉన్న వారి దగ్గర అధిక మొత్తంలో భూమి ఉన్నది అతి ఎక్కువ జనాభా ఉన్న వారి దగ్గర చాలా తక్కువ భూమి ఉన్నది మరి దేశానికి రాష్ట్రానికి కావాల్సిన టాక్సీలు కట్టడం తమ శ్రమను పెట్టి రాష్ట్రాలను దేశాన్ని కాపాడడం జరుగుతుంది కదా పేదవారు , వారికి ఎందుకు భూమి లేకుండా పోయింది ఇన్ని సంవత్సరాలుగా ఏ ఒక్కరు అయినా ప్రశ్నించిండ్రా, ఈ తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా డాక్టర్ విశారదన్ మహారాజు గారు పేదవాడిని గుర్తించి పక్క ఇంటి నిర్మాణ స్థలాన్ని పట్టా చేసి ఇవ్వాలని వ్యవసాయ భూమి పట్టా చేసి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఒక్కడు అడుగుతున్న నిరుపేదల నాయకుడు ప్రతి పేదవాడికి భూమిని పంచాలి భూమిని కాపాడాలి పర్యావరణాన్ని పరిరక్షి ంచుకోవడానికి భూమి ప్రతి ఒక్కరికి ఆస్తి హక్కుగా ఉండాలి లక్షల ఎకరాలు భూమి ఉన్న తెలంగాణలో భూమిని పంచరు భూమి పుత్రులు అని చెప్పుకుంటూ ఉంటాం మనం ఆగస్టు 9న ఆదివాసుల దినోత్సవం జరుపుకుంటాం మరి ఈ దేశ భూమి పుత్రులుగా చెప్పుకుంటున్నప్పుడు కనీసం భూమి కూడా లేకపోవడం ఎంత అన్యాయం ఎంత దౌర్భాగ్యం అప్పుడు మాత్రమే ప్రతి పేదవాడికి భూమి పంచగలం మాట్లాడితే రైతు రాజు కావాలంటారు కనీసం కూడు గూడు గుడ్డ లేనటువంటి ఆవాసానికి కూడా నోచుకోలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో నేటి తెలంగాణ లోని మనం చూస్తున్నాం ఇక రైతు ఎలా రాజు అవుతాడు రైతు స్వరాజ్య వేదిక తెలిపిన ఘనంకాల ప్రకారం 70 లక్షల మంది పట్టాదారు రైతులు ఉంటే అందులో 25 లక్షలకు పైగా కౌలు రైతులు ఉన్నారు అంటే ఇక్కడ ప్రభుత్వ పథకాలకు నోచుకోలేని కవులు రైతులు అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నేడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది 80 శాతానికి పైగా కవులు రైతులే ఆత్మహత్యలు చేసుకున్నాను తెలుస్తుంది రాజ్యాంగ బద్ధంగా రాజకీయాలకు కనుక చేస్తే భూమి లేనోడికి భూమి పంచండి ఈ భూమి (పుడమి) తల్లి దినోత్సవం సందర్భంగా మీరు భూమిని పంచగలరా!కానీ మీరు పంచలేరు ఎందుకంటే భూమి ఏ ఆత్మగౌరవం,భూమి సంపదను సృష్టిస్తుంది,సంపద రాజకీయాన్ని సృష్టించగలుగుతుంది రాజకీయ ఎత్తుగడతో అధికారాన్ని చేజిక్కించుకుంటూరు అధికారానికి వస్తారు అందుకని భూమిని పంచరు ఎన్ని ఎకరాల భూమి ఉందని రైతుభరోసా విడుదల చేస్తారు ఎవరి దగ్గర ఎక్కువ భూమి ఉంది రాజకీయ స్వలాభం కోసం చేస్తున్నటువంటి కుటుంబపాలిత రాజకీయాలు భూమి పుడమి తల్లి దినోత్సవం సందర్భంగా మీరు ప్రభుత్వాలు పేదవాడిని గుర్తించి భూమిని పంచండి

# ఎంప్లాయిస్ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

**హసన్ పర్తి , ఏప్రిల్ 21, ప్రభాతవార్త.**



హసన్ పర్తి మండల కేంద్రంలో ఎంప్లాయిస్ కాలనీ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, నూతన అధ్యక్షునిగా వేల్పుల సంపత్, ఉపాధ్యక్షులుగా పప్పుల గణపతి, ప్రధాన కార్యదర్శిగా శ్రీమతి నీరజ సుధాకర్, కోశాధికారిగా వేల్పుల తిరుపతి, సహాయ కార్యదర్శిగా వెలగేటి రాజిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వేల్పుల సాయి, గుడికందుల కనకస్వామి, ఎలుక రాజు సాంబయ్య, వెంగల చంద్రమౌళి, అగ్గని రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వేల్పుల సంపత్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ఎల్లవేళలా సంఘ అభివృద్ధికి పాటు పడతానని తెలిపాడు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో సంక్షేమ వారోత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 21 రాయపర్తి**

: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. 99రోజుల ప్రణాళిక లో భాగంగా సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా సెకండ్ వీక్,రెండవ రోజున విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం,క్విజ్ కంపిటీషన్, స్కిట్, తో పాటు పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ సత్య శారద పాల్గొని పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పలు అంశాలపై కలెక్టర్ మాట్లాడారు.పోటీలలో భాగంగా తెలంగాణ వారసత్వం పై పలు ప్రశ్నలను విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. పెయింటింగ్ పోటీలో రోడ్డు సేఫ్టీ పై విద్యార్థులు పలు చిత్రాలను వేసారు. స్కిట్ (నాటకం ) పోటీలో ఎర్త్ ప్రొటెక్షన్ సేవ్ వాటర్ అనే అంశంపై విద్యార్థులు ప్రదర్శనలు చేశారు. పలు రకాల పోటీలలో విద్యార్థులు ఎంతో ఆసక్తి కనబరిచి ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రథమ ద్వితీయ స్థానాలను ఉపాధ్యాయులు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ ఎస్ సరిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## సరుకుల వేలం పాట సమయంలో మార్పు

**వరంగల్ సిటి ఏప్రిల్21 ప్రభాతవార్త**

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ లో సరుకుల వేలం పాట సమయంలో మార్పు చేసినట్టు అధికారులు తెలిపారు. ఎండ తీవ్రత అధికముగా ఉన్నందున రైతులు మార్కెట్ కు తీసుకు వచ్చే రైతుల సరుకుల వేలం పాట సమయములు గురువారం 23 రోజు నుండి నూతన




సమయం అమలులోకి రానుంది. మిర్చి బీట్ ఉదయం 705 గంటలకు, పత్తి బీట్ ఉదయం 805 గంటలకు, పల్లికాయ బీట్ ఉదయం 815 గంటలకు, పసుపు బీట్ ఉదయం 830 గంటలకు, అపరాలు, ధాన్యం బీట్ ఉదయం 845 గంటలకు నిర్వహించడం జరుగుతుంది. అలాగే వేసవి కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వరంగల్ గ్రేన్ మార్కెట్ గుమస్తా సంఘం వారి కోరిక మేరకు బుధవారం 22 రోజు నుండి వచ్చే ప్రతి బుధవారం మార్కెట్ యార్డ్ కు సెలవు ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. కావున రైతు సోదరులు ఇట్టి విషయాన్ని గమనించి తమ సరుకులను బందు రోజులో తెచ్చి ఇబ్బందులకు గురి కావద్దని తెలియజేశారు. ఈ విషయం పై మార్కెట్ అధికారులకు సహకారించగలరని కోరారు.

## ఘనంగా ఆది శంకరాచార్యుల జయంతి రథశాల ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట/ఏప్రిల్ 21 ప్రభాత వార్త**

శ్రీ ఆది శంకరాచార్యుల జయంతి సందర్భంగా ఇల్లంద గ్రామంలో నూతనంగా నిర్మించిన రథశాలను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శాస్త్రోక్తంగా



ప్రారంభించారు. వైశాఖ శుద్ధ పంచమి పర్వదినం వేళ, వేద మంత్రోచ్చారణల నడుమ నూతన రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య, మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఆలయ చైర్మన్ ఊట్ల పెద్ద పెద్ది రెడ్డి, ఎద్దు సత్యం, పోశాల వెంకన్న, అబ్బిడి రాజిరెడ్డి, ఎద్దు రాజేంద్రప్రసాద్, పెంచాల కుమారస్వామి, గడ్డం సమ్మయ్య, గ్రామ ప్రముఖులు, పురోహితులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. మన సంప్రదాయాలను కాపాడుకుంటూ నిర్వహించిన ఈ వేడుక అత్యంత వైభవంగా దిగ్విజయమైంది

## ఆచార్య వెంకటరామిరెడ్డి కి సన్మానం

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయంలో ఓ.ఎస్.డి (ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ)గా కొత్తగా నియమితులైన ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బిక్షపతి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ జులసత్య, డాక్టర్ శేషు, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ దేవోజి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్కారానికి స్పందించిన ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి తనపై చూపిన గౌరవానికి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విశ్వవిద్యాలయ సమగ్ర అభివృద్ధి కోసం తనవంతు కృషిని నిరంతరం కొనసాగిస్తానని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగుదలతోపాటు విద్యా ప్రమాణాల పెంపుదిశగా కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట/ఏప్రిల్ 21 ప్రభాత వార్త**

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష     ్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. దమ్మన్నపేట గ్రామంలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్య





శారదా దేవితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మధ్యవరులను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రాంరెడ్డి, ఎంపీడీఓ వెంకటరమణ, మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీ రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, పోశాల వెంకన్న, మహిళ సంఘాల ప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## గుప్పెట తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వర్ధన్నపేట/ఏప్రిల్ 21 ప్రభాత వార్త**

వర్ధన్నపేట మండలం గుప్పెట తండాలో జాంబవ ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్



చైర్మన్ సారంగపాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటూ ధాన్యాన్ని సేకరిస్తోందని, సన్న రకానికి బోనస్ ఇస్తూ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కోరారు. గత 8 ఏళ్లుగా రైతుల సేవలో ఉన్న జాంబవ సంఘం కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నేతవత్ శివరాణి రాజేందర్, ఏఈఓ మోనిక, సంఘం చైర్మన్ ఐత బ్రహ్మయ్య, డీడ్స్ సంస్థ చైర్మన్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మన్నపేటలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం

**వర్ధన్నపేట/ఏప్రిల్ 21 ప్రభాత వార్త**

మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథులుగా హాజరై వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష     ్యమని తెలిపారు.



లబ్ధిదారురాలు మెరుగు రమేష్ కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఇళ్ల వద్ద మౌలిక సదుపాయాల కల్పనలో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, ఆర్డీవో సుమ పాల్గొన్నారు.




## గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు టీకాల వేయించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు

**వరంగల్ సిటి ఏప్రిల్21 ప్రభాతవార్త**

జిల్లా లో గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం లో డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన సూపర్వైజర్స్, సంబధిత సిబ్బందికి స్పెషల్ ఇమ్యునైజేషన్ డ్రైవ్ పై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధిక టీకాల గురించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు





మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాలు వలన మాతా శిశు ఆరోగ్య రక్షణ ఉంటుందని తెలిపారు. రొటీన్ ఇమ్యునైజేషన్ లో టీకాలు తీసుకోకుండా మిస్సయిన చిల్డ్రన్స్ కు టీకాలు ఇవ్వాలన్నారు. ప్రత్యేక స్పెషల్ ఇమ్యునైజేషన్ క్యాంపెయిన్ డ్రైవ్ మూడు రౌండ్లలో జరుగుతుందని తెలిపారు. మొదటి రౌండు ఏప్రిల్ లో 27 నుండి మే 4 వరకు, రెండవ రౌండ్ జులై 20 నుండి 27 వరకు, మూడవ రౌండ్ అక్టోబర్ నెలలో 12 నుండి 19 వరకు వాక్సినేషన్ ఉంటుందని తెలిపారు. డాక్టర్ ప్రకాష్ డిప్యూటీ డిఎంహెచ్వో డి ఐ ఓ నర్సంపేట మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల ప్రణాళిక తయారు చేసుకోని దానికి అనుగుణంగా నిర్దేశించిన తేదీలలో వ్యాక్సినేషన్ ఇవ్వాలని సూచించారు. డాక్టర్ ఇఫ్తీకర్ అహ్మద్ ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి మాట్లాడుతూ సంక్రమిత, అసంక్రమిత వ్యాధులను గుర్తించి చికిత్సలు అందించాలని అన్నారు. మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు, మాతా శిశు మరణాలు జరగకుండా చూడాలని, సిజేరియన్ ఆపరేషన్ లను తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మండల బీజేపీ అధ్యక్షుడిగా అడుప రాజు ఎన్నిక..

**వర్ధన్నపేట/ఏప్రిల్ 21 ప్రభాత వార్త**

బీజేపిపార్టీ వర్ధన్నపేట మండల నూతన అధ్యక్షుడిగా ఇల్లంద గ్రామానికి చెందిన అడుప రాజు నియామకమయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి అధికారికంగా ప్రకటన చేస్తూ, రాజుకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

**పార్టీ బలోపేతమే లక్ష     ్యంఅడుప రాజు...**

ఈ సందర్భంగా అడుప రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర పార్టీ నాయకత్వానికి, జిల్లా అధ్యక్షుడు గంట రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో వర్ధన్నపేట మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి నా శక్తివంచన



లేకుండా కృషి చేస్తానని, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలపై పోరాడతనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయపురం కుమారస్వామి, వర్ధన్నపేట బీజేపీ నాయకులు మైస రాము, ఇల్లంద శక్తి కేంద్రం ఇంచార్జ్ సట్ల అనిల్ గౌడ్, మూల రాము, సుల్తాన్ రాజు తదితరులు పాల్గొన్నారు

# ఎర్త్‌డే పోస్టర్ ఆవిష్కరణ



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన ప్రత్యేక ఎర్త్ డే పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణ ప్రతిపౌరుడి బాధ్యత అని తెలిపారు. చెట్లపెంపకం, నీటిసంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి అంశాలలో ప్రతీఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించాలంటే సమాజంలోని అన్నివర్గాలు సమిష్టిగా కృషిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పోస్టర్‌లో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ముఖ్యఅంశాలు, సందేశాలు, అలాగే సేంద్రీయ ఎరువుల వినియోగం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంవంటి సూచనలు ప్రతిబింబించాయని, ఈ పోస్టర్‌ను జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామపంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల వద్ద ప్రదర్శించి, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ గౌసియాబేగం, ఏఎంఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లాఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ టౌన్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమశాఖ తెలంగాణ ప్రభుత్వం వారు 2026-27 విద్యాసంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ క్రింద 3వ, 5వ, 8వ తరగతి యందు ప్రవేశమునకు ఉత్తరువులు జారి చేశారు. జిల్లాలోని గిరిజనులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి/విద్యార్థిని తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం రూరల్ వారికి రూ.1.50లక్షలు, అర్బన్ వారికి రూ.2లక్షల లోపు ఉండవలెనని, విద్యార్థులకు లాటరి పద్ధతిన డ్రా తీయబడునని తెలిపారు. ఈ దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యలయము హనుమకొండలో ఈనెల22 వ తేదీనుంచి 29వ తేదీ సాయంత్రం 5గంటలలోపు, దరఖాస్తు చేసుకోగలరని పేర్కొన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి డ్రా తీయబడునని, మొత్తం సీట్లు 27లో 3వ తరగతికి 50శాతం, 5వ తరగతికి 25శాతం, 8వ తరగతికి 25శాతం చొప్పున కేటాయించబడునని తెలిపా3రు. మొత్తం సీట్లలో 33శాతం బాలికలకు కేటాయించబడునని, ఒక కుటుంబం నుంచి ఒక్కరు మాత్రమే ఈ స్కీమ్ క్రింద అర్హులు. బాలికలకు ఈ నిబంధన వర్తించదని తెలిపారు. దరఖాస్తు ఫారములు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, అంబేద్కర్ భవనం ఎదురుగా, ఆశోక కాలనీ, హనుమకొండ జిల్లా నందు ఈనెల22వ తదీనుంచి ఈనెల29న సాయంత్రం 5గంటలలోపు తీసుకొని పూర్తిచేసిన అప్లికేషన్‌లు అదే ఆఫీసులో మే 7వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు సమర్పించవలెనని ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# విద్యాసదస్సు గోడపత్రిక ఆవిష్కరణ




**జనగామ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించు రాష్ట్ర విద్యా సదస్సుకు జిల్లాలోనీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదిలి విజయవంతం చేయ్యాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు ఎన్ఎన్ రాజు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకుషావలి, రాష్ట్ర కౌన్సిలర్ కుర్రంల యాదగిరి పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం ఉమాపతి భవన్ లో విద్యాసదస్సు గోడపత్రిక కరపత్రములను ఆవిష్కరించారు. ప్రభుత్వ బడుల పరిరక్షణకోసం, విద్య అందరికీ సమానంగా అందడం కోసం, విద్య ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలని నైబర్హుడ్ కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. రాష్ట్ర విద్యాసదస్సుకు ముఖ్యఅతిథిగా పాఠశాల విద్యా సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్, గౌరవ అతిథిగా ప్రొఫెసర్ ఎం.కోదండరాం హాజరుకానున్నారన్నారు. నూతన జాతీయ విద్యా విధానం రాజ్యాంగ విలువలు" అను అంశంపై విద్యాపరిరక్షణ కమిటీ నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణలో అసమాన విద్య విద్యారంగ సంక్షోభం" అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం విద్యాసదస్సులో ప్రసంగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాధ్యులు వజ్రయ్య, లక్ష్మణ్.జి, సత్యనారాయణరెడ్డి, వెంకన్న, వరప్రసాద్, గణేష్, తోటరాజు, రాజయ్య, నవీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి అమలు: ఎమ్మెల్యే శ్రీహరి



**రఘునాథపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న నరపతీ పథకం రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి, పేదప్రజలకు ఉపయోగపడుతున్నాయని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు, రూ.20లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను, ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అమలయ్యే సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, అందులో భాగంగా మొట్ట మెదటి సారిగా రాష్ట్రంలోని 1కోటి 10లక్షల కుటుంబాలకు ఇందిరా భీమా పథకాన్ని ప్రవేశ పెడుతున్నట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు భీమాపథకం ద్వారా కుటుంబపెద్ద చనిపోతే 5లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకం దేశంలో మరెక్కడా లేని గొప్పపథకం అని కొనియాడారు. వెల్ది గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదన్నారు. వెల్ది గ్రామానికి మొదటి సారి ఎమ్మెల్యేగా ఉన్నానని తెలిపారు. వెల్ది గ్రామంలో నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన ఈ రెండేళ్లలో అంగన్వాడీ భవనం, 18ఇందిరమ్మ ఇండ్లు, 60లక్షల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను కలుపుకొని మొత్తంగా 1కోటి 50లక్షల రూపాయలు మంజూరు చేసుకున్నామని తెలిపారు. రఘునాథపల్లి నుండి వెల్ది మీదుగా అశ్వరావుపల్లి వరకు గల రోడ్డు నిర్మాణానికి 14కోట్ల 25లక్షలతో ప్రతిపాదనలు పంపించానని ఇటీవలే హ్యామ్ కింద మంజూరు వచ్చిందని అతి త్వరలో ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా నిర్మించేందుకు పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సింగిరెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, బత్తిని మల్లేష్ వివిధ శాఖల అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# డీసీసీబీ నూతన బ్రాంచ్ ప్రారంభం



**రఘునాథపల్లి, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలకేంద్రంలో డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ నూతన బ్రాంచ్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని వరంగల్ ఎంపీడాక్టర్ కడియం కావ్య అన్నారు. రైతులు, మహిళలకు ఆర్థికంగా బలంగా నిలబడేందుకు ఇటువంటి బ్యాంకింగ్ సేవలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ డీసీసీబీ ఆర్థిక పరిపుష్టి కలిగిన సంస్థగా ప్రజాసేవలో, ముఖ్యంగా రైతు సేవలో ముందంజలో ఉండడం సంతోషకరమని తెలిపారు. కార్యక్రమంలో డిసిసిబి బ్యాంకు సీఈవో వజీర్ సుల్తాన్, నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, నాబార్డ్ డీడీఎం చైతన్య రవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, సర్పంచ్ ఉమారాణి స్థానిక ప్రజా ప్రతినిధులు రైతులకు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# అష్టదళ పాద పద్మారాధన పూజ





**చిల్పూర్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయంనందు మంగళవారం పురస్కరించుకొని శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజ, బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించారు. ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కిరణ్మయి దంపతులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కే.మోహన్, ధర్మకర్తల మండలి సభ్యులు గొల్లపల్లి వాసు, వెంకటేశ్వర్లు, రత్నాకరరెడ్డి, అర్చకులు బి.రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# చిన్నపెండ్యాల ఆటోడ్రైవర్స్ ఓనర్స్ యూనియన్ ఎన్నికలు



**చిల్పూర్, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :**

చిన్నపెండ్యాలలో శ్రీ వేంకటేశ్వర ఆటోయూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఎన్నికలలో ఏకగ్రీవంగా యూనియన్ కమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్షులుగా తాళ్లపల్లి శ్యాం, ఉపాధ్యక్షులుగా పర్శ రాజశేఖర్, కార్యదర్శిగా ఇల్లెందుల వినయ్ లను కమిటీసభ్యులను ఆటోయూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బిజెపి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక





## -కారు దిగి చెయ్యెత్తిన నందిగామ కురుమ సంఘం

**నల్లబెల్లి, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

మండలంలోని రంగాపూర్ గ్రామ బిజెపి సర్పంచ్ ఒరుగంటి మాధురి రాజు దంపతులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు చరణ్ సింగ్ ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే దొంతి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. నందిగామ గ్రామంలో మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన కురుమ సంఘం 25 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు చరణ్ సింగ్ ఆధ్వర్యంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే దొంతి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో సంక్షేమ పథకాలకు కొదవ లేకుండా రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు అందించడానికి గమనించిన అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన వంతు కర్తవ్యం అన్నారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులకు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చేరికతో కారు దిగి చెయ్యెత్తి జై కొట్టినట్లుగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రమేష్. పార్టీ జిల్లా డెలిగేట్ జిల్ల మునేందర్. గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్ నాయక్. నందిగామ రేలకుంట జంట గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిల్ మోహన్ వెంగళదాసు రమేష్ నాయకులు ఏడాకుల సంపత్ రెడ్డి. ఇంద్రారెడ్డి. ఎరుకల నరేష్ బత్తిని మహేష్. డేగల కృష్ణ. స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట దగ్ధం

**నెక్కొండ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**





మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో మంగళవారం తీవ్ర అగ్నిప్రమాదం చోటుచేసుకుని రైతు కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీసింది. గ్రామానికి చెందిన రైతు దొంగల అనిల్ సాగు చేసిన మక్కజొన్న పంట పూర్తిగా అగ్నికి ఆహుతైంది. సుమారు 5 ఎకరాల్లో సాగు చేసిన పంటపైగా వెళ్లిన 11 కేవీ విద్యుత్ తీగలు అకస్మాత్తుగా తెగిపడటంతో మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు. మంటలు వేగంగా వ్యాపించడంతో క్షణాల్లోనే మొత్తం పంట కాలిపోయింది. సమాచారం అందుకున్న గ్రామస్థులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే పెద్దఎత్తున నష్టం జరిగిపోయింది. ఈ ఘటనలో సుమారు రూ.2 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు. రైతు అనిల్ కష్టపడి అప్పులు చేసి పంట సాగు చేశానని, కోత దశకు చేరుకున్న సమయంలో ఇలా జరగడం తనను తీవ్ర నిరాశకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఒక్కసారిగా పంట కోల్పోవడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ ఘటనపై గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. గ్రామ పెద్దలు, రైతు సంఘాల నాయకులు స్పందిస్తూ, బాధిత రైతుకు తక్షణ నష్టపరిహారం అందించాలని, కనీసం రూ.2 లక్షల వరకు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే భవిష్యత్తులో ఎఉలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ లైన్లను పర్యవేక్షించాలని డిమాండ్ చేశారు. అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి పూర్తి వివరాలు సేకరించి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించలని స్థానికులు కోరుతున్నారు.

# రైతులు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకోవాలి

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



మక్కజొన్న రైతులు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నర్సంపేట ప్రాంతానికి సంబంధించిన మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లు, నిల్వలపై ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న అధిక దిగుబడి వచ్చిందని తెలిపారు. సుమారు 72 వేల ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేయగా, సుమారు 2.25 మెట్రిక్ టన్నుల దిగుబడి నమోదైందని అన్నారు. అందుకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాలు నిల్వలపై సమగ్రంగా సమీక్షించి, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రైతుల నుండి మొక్కజొన్నను ఎటువంటి ఆలస్యం లేకుండా కొనుగోలు చేయాలని, మద్దతు ధర చెల్లింపులు సమయానికి జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేయడానికి గోదాముల్లో తగిన ఏర్పాట్లు ఉండేలా చూడాలని, నిల్వ సమయంలో నాణ్యత పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, అగ్రికల్చర్ జెడి అనురాధ, డిసిఓ నీరజ, డీఎం మార్క్‌ఫెడ్ రంజిత్ రెడ్డి, సంబంధిత మండలాల తహసిల్దార్లు, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళా బిల్లును వెంటనే అమలు చేయాలి



**నర్సంపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా బిల్లులను వెంటనే అమలు చేయాలంటూ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ ఆధ్వర్యంలో పోస్టుకార్డులపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని, అరెక్షన్ బిల్ ఆజ్ కరో అబికరో అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## పాఖాల రోడ్డుకు మరమ్మత్తులు

**ఖానాపురం, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

మండల కేంద్రం నుండి పాఖాలకు వెళ్లే రోడ్డు గుంతల మయంగా ఉండటంతో సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాటసారులకు, రైతులకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రజల అవసరాల నిమిత్తం గ్రామపంచాయతీ నిధుల నుండి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, వేములపల్లి వెంకటప్రసాద్ రావు, ఆజాహర్, నాయకులు మచ్చిక అశోక్, వల్లేపు శ్రీనివాస్, కామిశెట్టి సుధీర్, భూక్య నవీన్, చాగంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్ట్ ఛాంపియన్షిప్‌లో అఖిల ప్రతిభ

### -ఏసిపి పున్నం రవీందర్ అభినందనలు

**నర్సంపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**

తెలంగాణ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2026 పోటీలలో నర్సంపేట చెందిన సారుగు అఖిల 76కిలోల విభాగంలో ప్రతిభను కనబరిచి రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం నర్సంపేట ఏసిపి పున్నం రవీందర్ రెడ్డి అఖిలను అభినందించారు. ఈనెల 18,19 హైదరాబాదులోనే సనత్ నగర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో బాలికలకు, బాలురులకు పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ పోటీలో నర్సంపేటకు చెందిన సర్గు అఖి ల3డి యూనిసెక్స్ జిమ్ కోచ్ దేవేందర్ నాయక్ వద్ద శిక్షణ పొందుతుంది. ఈ ఈ సందర్భంగా వరంగల్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ సంఘాల కమల్, ఆమె అమేచూర్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ మాజీ జిల్లా జాయింట్ సెక్రెటరీ కుంటమల్ల అరవింద్, గనిపాక రవితేజ అఖిలను అభినందించారు.

## చంద్రుతండాలో విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామ శివారు చంద్రుతండాలో మంగళవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. గ్రామంతో పాటు తండాలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు ఉండకూడదనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ దారావత్ రమేష్ ముందుకు వచ్చారు. అవసరమైన పలు చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లను భిగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గుగులోతు కిరణ్, బానోతు సమ్మ, బాదావత్ లాలునాయక్, గుగులోతు తాజన్‌లాల్, బానోతు గణేష్, దారావత్ సోమన, భూక్య సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో విఫలం

**సీఎం రేవంత్ రెడ్డి యాక్సిడెంటల్ గా ముఖ్యమంత్రి అయ్యారు**

**బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయడంలో విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి "యాక్సిడెంటల్ ముఖ్యమంత్రి అయ్యాడు కానీ ప్రజల ఆశీస్సులతో కాకుండా పరిస్థితుల వలన ఆ పదవి దక్కింది అని వారు ఆరోపించారు అందరూ ఆయనలా "తొక్కుకుంటూ" ఎదగలేరని వ్యాఖ్యానించారు. సీఎం నిర్వహిస్తున్న సభలు ప్రజా ధనం వృథా చేయడమే తప్ప ప్రజలకు ఉపయోగం లేదని ఆరోపించారు.మళ్లీ నేనే ముఖ్యమంత్రి అవుతానని చెప్పడం సరైంది కాదని, ఆ నిర్ణయం ప్రజలదేనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలవుతుందని, కొడంగల్ నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి డిపాజిట్ కూడా కోల్పోతారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణాలో సాగు, త్రాగునీటి అవసరాలను తీర్చే గొప్ప ప్రాజెక్ట్ అని ప్రతి ఒక్కరికీ తెలుసని, అయితే ప్రస్తుత ప్రభుత్వం విచారణల పేరుతో ఆలస్యం చేసి ప్రాజెక్ట్ పునరుద్ధరణ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారు. ప్రజలు ప్రభుత్వ వైఖరిని గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన తీర్పు ఇస్తారని వారు అన్నారు సీఎం ప్రజలకు మాటలు చెబుతున్నాడు కానీ ఏ ఒక్క పనిని చేతల ద్వారా చేయడం లేదు మహిళలకు ఇచ్చిన హామీ 2500 రూపాయలు ఇస్తా అన్నాడు ఇప్పటివరకు ఇవ్వలేదు అలాగే తులం బంగారం మహిళలు నూతనంగా పెళ్లి చేసుకుంటే ఇస్తాను హామీ ఇచ్చాడు ఇప్పటివరకు ఇవ్వలేదు వృద్ధులకు వితంతువులకు 4000 వికలాంగులకు పింఛన్ 6000 రూపాయలకు పెంచుతా అని హామీ ఇచ్చి ఇప్పటివరకు వికలాంగుల పెన్షన్స్ పెంచలేదు జగిత్యాల లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 20 తారీకున మీటింగ్ పెడుతున్నాడు తెలిసి ఆయన కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాటారంలో సభ పెట్టి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సభలో ప్రదేవదే ప్రస్తావించడం జరిగింది. కానీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రేవంత్ రెడ్డిని సభలో ఉద్దేశించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు అలాంటి నాయకుడిని ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదు అని వారు విమర్శించారు వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ లో డిపాజిట్లు కూడా రావు అలా చిత్తుగా ఓడియ్యడానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జనార్దన్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకటరాణి సిద్దు మేకల సంపత్ రఘుపతిరావు కౌన్సిలర్ పూర్ణచందర్ భోగం నరేందర్ మంజుల తదితరులు పాల్గొన్నారు

# జయశంకర్ పేరుతో యునివర్సిటీని స్థాపించాలి

**భూపాలపల్లి జిల్లా కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా ఏర్పాటు చెయ్యాలి**

**సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మరపెల్లి మల్లేష్**



**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వికేసి విముక్త చిరుతల పార్టీ తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది ఈ సమా వేశంలో ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మరపెల్లి మల్లేష్ హాజరైనారు అనంతరం మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో సమృద్ధిగా వనరులు ఉన్న వెనుకబడి పోతావుంది పాలకుల నిర్లక్ష్యం మూలంగా విద్య వైద్యం అందని ద్రాక్షలా మారింది భూపాలపల్లి జిల్లాలో భూపాలపల్లి జిల్లాను పారిశ్రామికంగా బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులను ఆదుకోవడంలో పాలకుల విఫలమయ్యారని ఆరోపిస్తున్నాను ఈ జిల్లాలో విద్యారంగానికి పెద్దపీట వేసి కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని నిరుపేద విద్యార్థుల కోసం పై చదువుల కోసం జయశంకర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని పాలకులను డిమాండ్ చేస్తా ఉన్నాం అదేవిధంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విద్యార్థులకు అనుకూలంగా స్టడీ సర్కిల్ ఎడ్యుకేషన్ హబ్బుగా ఏర్పాటు చేయాలని విద్యార్థులకు యువకులకు అందుబాటులో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం నేటి నుంచి యూనివర్సిటీ కోసం ఉచిత కోచింగ్ సెంటర్ల కోసం జిల్లాను ఎడ్యుకేషన్ హబ్ గా ఏర్పాటు చేసేంతవరకు ప్రతిరోజు ఉద్యమాలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లాలో ఉన్న అధికార యంత్రం గానికి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం విద్యార్థి యువతీ యువకుల నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని భూపాలపల్లి జిల్లాలో ఉన్న అధికారులకు జిల్లాలో ఉన్న పాలకులకు తెలియ జేస్తున్నాం. ఈ సమావేశంలో అక్కల బాబు యాదవ్ యు వై ఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు బోయ సదానందం రాజమణి మహిళా నాయకురాలు పాల్గొన్నారు..

## అహ్మద్ పాషా కు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఇవ్వాలి

**కష్టపడి పనిచేసిన నాయకులకు పదవులు ఇవ్వాలి**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు విజ్ఞప్తి**



**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 21, ప్రభాతవార్త:** భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 2020 లో గండ్ర సత్య నారాయణ రావు ఆదేశానుసారం 27వ వార్డు నుండి సింహం గుర్తు మీద ఎండి అహ్మద్ పాషా పోటీ చేసే క్రమంలో ఎటువంటి ప్రలోభాలకు (ప్రత్యర్థి అభ్యర్థి 20 లక్షలు న భార్య కు జాబు ఇస్తా అన్నారు అయినా లొంగకుండా సత్తన్న కోసం పనిచేసిన నాయకుడిని టౌన్ మైనార్టీ అధ్యక్షునిగా పనిచేస్తున్నాను భూపాలపల్లి ఆటో యూనియన్ గా అధ్యక్షునిగా కొనసాగుతున్నాను మొన్న జరిగిన మున్సిపల్ ఎలక్షన్లో(2వార్డ్ టికెట్లు) అడగడం జరిగింది కానీ టికెట్ ఇవ్వలేదు 1,2, 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు పనిచేయడం జరిగింది కావున మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ గా ఎండి అహ్మద్ పాషా ఇవ్వాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి ముస్లిం ప్రజల తరఫున అలాగే 30 వార్డుల ప్రజల విజ్ఞప్తి చేస్తున్నాం అని వారు అన్నారు

## భూమి అక్రమ రిజిస్ట్రేషన్ విషయమై ధర్నా

**మల్లాపూర్, ప్రభాత వార్త:** మల్లాపూర్ మండలం మొగిలిపేట కు చెందిన మంగళారపు గంగారాం అనే వ్యక్తి బ్రతికి ఉండగానే విరసత్ ద్వారా ఇతరుల పేరట అక్రమ రిజిస్ట్రేషన్ కు పాల్పడిన మల్లాపూర్ రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధితులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.వివరాల్లోకి వెళితే.. బాధితుడి పట్టా పాసుబుక్ క్రాఫ్ లోన్ నిమిత్తం బ్యాంకు లో ఉండగానే అక్రమ రిజిస్ట్రేషన్ జరిగిందని బాధితుడు తహసీల్దార్ కార్యాలయంలో, కలెక్టర్ కార్యాలయంలో డివిజనల్ కార్యాలయల్లో ఎన్ని వినతిపత్రాలు ఇచ్చిన న్యాయం జరగకపోవడంతో బాధితుడు నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ప్రజల మద్దతుతో మల్లాపూర్ రెవెన్యూ కార్యాలయం యెదుట ఆమరణ నిరాహార దీక్ష కు దిగినట్లు తెలిపారు.






## రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ...



**మొగుళ్లపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 21:** రోడ్డు భద్రత పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఆరైవ్అలైవ్ కార్యక్రమంలో భాగంగా మొగుళ్లపల్లి పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని లక్ష్మిసాయి గార్డెన్ సాంస్కృతిక కళాబృందం వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్పీ సంపత్ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్లను పంపిణీ చేసి, రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం లక్ష్మీ సాయి ఫంక్షన్ హాల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సీఐ మల్లేష్, ఎస్ఐ సురేష్, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, యువకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్..

**మొగుళ్లపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 21,**



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషనను వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మంగళవారం తనిఖీ చేశారు. స్టేషన్ ప్రాంగణ పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. అలాగే స్టేషన్లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్ కు, వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా "వన మహోత్సవం" కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడం ఈ తనిఖీ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం. ప్రధాన లక్ష్యమని ఎస్పీ అన్నారు. ఆయన వెంట డిఎస్పీ సంపత్రావు, సీఐ మల్లేష్, ఎస్సై సురేష్ సిబ్బంది పాల్గొన్నారు...

# ఒలంపియాడ్ పరీక్షలో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

**మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

శ్రీచైతన్య ఈ టెక్నోస్కూల్ విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించే ఒలంపియాడ్ పరీక్షల్లో సత్తాచాటి గోల్డ్‌మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు సాదించినట్లు ప్రిన్సిపల్ మదార్ తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ రెండవ లెవల్‌లో జరిగిన పరీక్షలో 240మంది విద్యార్థులు ఎంపికై బహుమతులు సాదించారన్నారు. గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్‌టాప్‌ను ఫర్హానా 5వ తరగతి, మొదటి బహుమతిగా 8వ తరగతికి చెందిన రిజ్వానా లెనోవో ట్యాబ్‌ను, రెండో బహుమతిగా స్మార్ట్‌వాచ్ పొందిన 6వ తరగతి గౌతంకృష్ణ, 5వ తరగతి లాస్య, మూడవ బహుమతిగా రెడ్‌బోల్ట్ బ్యాగులు మనుశ్రీ, మినాక్షి, నాల్గవ బహుమతిగా స్పోర్ట్స్ వాచ్ తన్వీర్, సుమయ, వర్షిణి, శ్రీహర్ష బహుమతులు గెల్చుకున్నారు. గెలుపొందిన విద్యార్థులను శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ మాధుర్‌లు అభినందించారు. రాష్ట్ర



కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ కోఆర్డినేటర్లు కృష్ణారావు, పార్వతి, గౌతమి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ తబస్సుమ్, డీన్ నరేష్, సిబ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం, ఒలంపియాడ్ ఇంచార్జ్ కళ్యాణి, కుమారస్వామి, ఏవో సుధాకర్, పీఈటిలు యాకయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

**బయ్యారం,ఏప్రిల్21,ప్రభాతవార్త:**



ఆధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం పురస్కరించుకొని టిడిపి బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కొత్తపేటలో కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు వడ్లమూడి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల మనసుల్లో నిలిచిపోయే నాయకత్వం, అపారమైన దూరదృష్టి సీఎం చంద్రబాబు ప్రత్యేకత అన్నారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా పెద్దన్నలాగా అండగా నిలిచే వ్యక్తిత్వం చంద్రబాబు సొంతమన్నారు. సాంకేతికత, పారదర్శకతతో అభివృద్ధికి మార్గదర్శకునిగా ఆయన నిలుస్తున్నారని మండల కార్యదర్శి శ్రీహరి అన్నారు. సీఎం చంద్రబాబు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతున్ని కొరుకుంటున్నట్లు ఉప సర్పంచ్ రావి వీరభద్రరావు అన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రావు, సుధాకర్, పవన్, ప్రవీణ్, సూర్యం, రాజు, వీరేంకులు, రాంబాబు, పిచ్చేశ్వర్‌రావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని వినతి

**గార్ల,ఏప్రిల్21,ప్రభాతవార్త:**



మండంలోని చిన్నబంజర గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టిఐ గార్ల మండల అధ్యక్షులు తేజావత్ తరుణ్ కోరారు. మంగళవారం జిల్లాలోని సీరోలు మండలకేంద్రం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కార వేధికలో సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. లూజువైర్లు, ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు, స్థంభాలు, కొత్త కనెక్షన్‌లు, మద్యపొలు, లో ఒల్టేజ్ సమస్యలు తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ(వరంగల్)చైర్‌పర్సన్ వేణుగోపాల చారి, టెక్నికల్ సభ్యుడు రమేష్, ఫైనాన్స్ మెంబర్ దేవెందర్, ఎం. రామారావు, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**గార్ల,ఏప్రిల్21,ప్రభాతవార్త:**



రైతులు పండించిన చివరి గంజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ కోరారు. మంగళవారం నాయకులతో కలసి సీతంపేట చెరువులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరాకు 26క్వింటాళ్లు కొనుగోలు చేస్తామనే నిబందనను ఉపసంహరించుకోవాలన్నారు. ప్రభుత్వ షరతులతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జంపాల వెంకన్న, ఉపేందర్, పుల్లారావు, వీరన్న, వెంకన్న, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

**బయ్యారం,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

బయ్యారం మండలం కోటగడ్డ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-1లో మంగళవారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని సర్పంచ్ కాయం వరలక్ష్మి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు ఉంచి కార్యక్రమం నిర్వహించారు. పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం చేయడంతో తల్లిదండ్రులు భారీగా తరలివచ్చారు. ఉపసర్పంచ్ శ్రీనివాస్, అంగన్వాడి సూపర్‌వైజర్ జ్యోతి, టీచర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## షాదీఖానా కబరస్తాన్ ప్రహరీగోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**గార్ల,ఏప్రిల్21,ప్రభాతవార్త:**



షాదీఖానా, కబరాస్తాన్ ప్రహరీగోడ నిర్మాణానికి సంబందించిన నిధులు వెంటనే మంజూరు చేయాలని జామా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని సుమారు 700ముస్లీం మైనార్టీ కుటుంబాలు నివసిస్తున్నాయని, శుభకార్యాలు, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎలాంటి కమ్యూనిటి హాల్స్ లేకపోవడంతో ఫంక్షన్ హాల్స్‌లో చేసుకోవాల్సి వస్తుందని తద్వారా ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యను పరిశీలించి కమ్యూనిటిహాల్ షాదీఖానాతో పాటు, కబరస్తాన్ ప్రహరిగోడ నిర్మాణానికి కృషిచేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం దిశగా కృషిచేస్తానని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో జామా మజీద్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ బుడాన్, రహీంఖాన్, ఎం.డి షబ్బీర్‌ఖాన్, పఠాన్ ఇమ్రాన్‌ఖాన్, జిలాని, దుబాయ్‌జాని, జాని, అఫ్జల్‌బేగ్, జానాఖాన్, ముషారబ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామునిపై ప్రకాష్‌రాజ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**బయ్యారం,ఏప్రిల్21,ప్రభాతవార్త:**

శ్రీరామచంద్రస్వామిపై సినీ నటులు ప్రకాష్‌రాజ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని బయ్యారం కోదండరామాలయం కమిటీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు మాట్లాడుతూ శ్రీరాముడు ఉత్తర భారతీయుడని, రావణుడు దక్షిణ గిరిజన తెగకు చెందినవాడని పండ్ల దొంగతనం వలనే యుద్ధం జరిగినట్లు మాట్లాడడం హేయమైన చర్య అన్నారు. రామునిపై విషం చిమ్మేవారు కాలగర్భంలో కలసిపోతారని అజ్ఞానంతో మాట్లాడడం మానుకోవాలని హితవుపలికారు. పెద్దినేని వెంకటేశ్వర రావు మాట్లాడుతూ శ్రీరాముడు కేవలం హిందువులకు మాత్రమే దైవం కాదని ధర్మానికి ప్రతిరూపమని అన్నారు. రామనామాన్ని ఎగతాళి చేసేవారు తమను తాము గాయపరుచుకుంటారు తప్పా ధర్మాన్ని ఏమి చేయలేరని పెద్దినేని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దూదిపాళ్ల రాజేష్, పాండవుల లింగయ్య, వెంకటరెడ్డి, మహేష్, మహిళా భక్తులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బిసి సంక్షేమసంఘం జిల్లా కార్యదర్శి రేణుకకు సన్మానం

**బయ్యారం,ఏప్రిల్21,ప్రభాతవార్త:**



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ కాకతీయనగర్ కాలనీకి చెందిన మండ రేణుక గౌడ్ ను బీసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా నియామకం అయినట్లు వారు తెలిపారు. విషయం తెలుసుకున్న బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్, ఉప సర్పంచ్ ఎనుగుల ఉమ, పట్టణ కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు మండా రేణుకను శాలువాతో ఘనంగా సత్కరించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బిసి సంక్షేమ సంఘం బలోపేతం కోసం కృషిచేయాలని, భవిష్యత్తులో మరిన్ని పదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయిని శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యురాలు బానోత్ సునిత, అజయ్, ప్రమోద్ రెడ్డి, సూర్యనారాయణ, భవాని, రమాదేవి, ఉప్పల్‌రెడ్డి, సతీష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి
### -ఎమ్మెల్యే కోరం కనకయ్య

**గార్ల,ఏప్రిల్21,ప్రభాతవార్త:**



బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని, పేదలకు సీఎం సహాయనిధి చెక్కులు వరంలాంటివని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో కళ్యాణలక్ష్మి, షాధీముబారక్ లబ్ధిదారులకు రూ.12,78,500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదలకు వైద్యఖర్చులు బారం కాకుండా సహాయనిధి అందజేస్తుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, వడ్లమూడి దుర్గాప్రసాద్, సర్పంచ్ బానోత్ పార్వతిహతిరాం, రాంసింగ్, మోతిలాల్, భూక్య రాంసింగ్, వెంకట్రాం, రమ్య నాగార్జున, సుశీల, దేవి, ఉమాదేవి, భద్రునాయక్, వీరన్న, తహశీల్దారు శారధ, అధికారులు, ఉప సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సీమంతాలు

*గూడూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త*

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా



నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల సందర్భంగా మంగళవారం గూడూరు ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతం వేడుకను నిర్వహించారు. ఈమేరకు స్థానిక మేజర్ పంచాయతి సర్పంచ్ వాంకుడోతు సునితాకొమ్మాలునాయక్ చేతుల మీదుగా గర్భిణీలకు పోషకాహారాన్ని అందించారు. సాంప్రదాయ రీతిలో గాజులు తొడిగి పూలు, పండ్లు, నూతన వస్త్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పోటీ ప్రపంచంలో మల్టీ డిసిప్లినరి దృక్పథం అవసరం

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :*

అంగీకరించే లక్షణం, సర్దుబాటు చేసుకునే గుణం 21వ శతాబ్దపు కీలక నైపుణ్యాలు అని కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ప్లేస్మెంట్ సెల్ సంచాలకులు డాక్టర్ చిర్రా రాజు అధ్యక్షతన, కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో హైదరాబాద్ మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 21 నుంచి



8రోజులపాటు నిర్వహిస్తున్న ఉచిత ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో మల్టీడిసిప్లినరీ దృక్పథం అత్యవసరమని, అన్ని కోర్సులు సమాన ప్రాధాన్యం కలవని పేర్కొన్నారు. ఆంగ్లభాషపై పట్టుసాధించడంతో పాటు, సంబంధిత కోర్సులో వృత్తి పరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ విద్యార్థులు తమలోని బలమైన నైపుణ్యాలను గుర్తించుకుని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలని సూచించారు. కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.నరసింహచారి మాట్లాడుతూ, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు సిద్ధంగా ఉండాలని కోరారు. సభఅధ్యక్షులు, ప్లేస్మెంట్ సెల్ సంచాలకులు డాక్టర్ చిర్రా రాజు మాట్లాడుతూ 8రోజుల శిక్షణ కార్యక్రమంలో జీవన నైపుణ్యాలతోపాటు కమ్యూనికేషన్, నిర్ణయాధికార (డెసిషన్ మేకింగ్), ఇంటర్వ్యూ నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజిక్ బస్ఇండియా ఫౌండేషన్ ప్రతినిధి అరుణ్‌కుమార్ దాసరి, ఆచార్య వరలక్ష్మీ, ఆచార్య అమరావేణి, డాక్టర్ ప్రగతి, డాక్టర్ ఫణీంద్ర పాల్గొన్నారు.

## డిసీసీ అధ్యక్షురాలిని కలసిన ఇల్లందు ఎమ్మెల్యే

*బయ్యారం,ఏప్రిల్21,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షురాలు భూక్య ఉమా, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌లను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే వెంట సొసైటి మాజీ చైర్మన్, డిసిసి కార్యదర్శి మూల మధుకర్‌రెడ్డి, గార్ల సొసైటి మాజీ చైర్మన్ దుర్గాప్రసాద్, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినికల రమేష్

*నర్సింహులపేట ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష  ్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆయన మాట్లాడుతూ రైతాంగ సంక్షేమం దృష్టిలో పెట్టుకొని



రైతులు పండించిన పంటలను మధ్య దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందని దీనిలో భాగంగా నేడు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మండలంలోని వంతడపల రామన్నగూడెం నరసింహపురం బంజర గ్రామాలలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించడం జరుగుతుందని అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో కల్యాణ లక్షి  ్మ షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని కావున కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కొనుగోలు కేంద్రాలలో మహిళా సంఘాలకు దక్కని చోటు

### ఆర్థిక శక్తిగా ఎదగాలన్న ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు

*నర్సింహులపేట,ఏప్రిల్21 ప్రభాతవార్త*

ప్రజా ప్రభుత్వంలో ప్రతి మహిళను కోటీశ్వరాలుగా చేయడమే ప్రభుత్వ లక్ష  ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను ఆర్థిక బలోపేతం చేయడం దిశగా ఒక పక్క ఆలోచన చేస్తూ వివిధ పథకాలు కేటాయిస్తుంటే అందుకు విరుద్ధంగా మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలో అధికారులు మాత్రం మహిళలకు మొండి చేయి చూపిస్తూ ఆర్థికంగా వెనకబడేస్తున్నారు.గత యేడాది ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ముంగిమడుగు,రామన్నగూడెం,వంతడపల రెవిన్యూ గ్రామాల్లో ఏర్పాటు చేశారు.దీంతో ఆయా గ్రామాల మహిళా సంఘాలు ఆర్థిక స్ఫూర్తితో బలోపేతం అయ్యాయి.అటు ప్రభుత్వానికి ఇటు రైతులతో మంచి పేరు తెచ్చుకున్నారు.కానీ ఈ ఏడాది యదాతంగా నడవాల్సిన కేంద్రాలను మహిళా సంఘాలకు రద్దు చేస్తూ పీఏసీఎస్ కు కేయించడంలో ఆంతర్యం ఏమిటని మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి.మహిళలను ఆర్థిక బలోపేతం చేసే ప్రభుత్వ లక్ష్యాన్ని మండల అధికారులు ఇచ్చే సలహాలతో జిల్లా ఉన్నతాధికారులు నీరుగారుస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మహిళా సంఘాలకే కొనుగోలు కేంద్రాలను కేటాయించాలని మండల మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్రీయ గోర్‌సేన జిల్లా అధ్యక్షుడిగా సురేష్

*గూడూరు, ఏప్రిల్ 21, ప్రభాతవార్త*





రాష్ట్రీయ గోర్‌సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని అప్పరాజుపల్లి శివారు ఆక్యతండాకు చెందిన బానోతు సురేష్‌నాయక్ నియామకమయ్యారు. అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలం లోని గుండెంగ గ్రామానికి చెందిన భూక్య రవిసింగ్‌రాథోడ్ నియామకమయ్యారు. ఈమేరకు గోర్‌సేన జాతీయ అధ్యక్షుడు డాక్టర్ డేగావత్ బాబాసాహెబ్ రాథోడ్ చేతుల మీదుగా వీరికి నియామకపత్రాలు అందజేసారు. కార్యక్రమంలో గోర్‌సేన రాష్ట్ర అధ్యక్షుడు ధనవాత్ రాందాస్‌నాయక్ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త



## ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*నర్సింహులపేట,ఏప్రిల్21 ప్రభాతవార్త*

ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని



సూపర్వైజర్ మిడతపల్లి శ్రీలత అన్నారు.మంగళవారం మండలంలోని వస్రంతండా సర్పంచ్ లూనావత్ జ్యోతితో కలిసి అంగన్వాడి కేంద్రాన్ని ఆమె సందర్శించారు.విద్యార్థుల హాజరు పట్టికను రిజిస్టర్,పోషకాహార పంపిణీ రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే పౌష్టికారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్,ఆయా,గర్భిణీలు ఉన్నారు.

## విద్యా సదస్సును జయప్రదం చేయాలి

### టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి

*నర్సింహులపేట,ఏప్రిల్21 ప్రభాతవార్త*

టి పి టి ఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి కోరారు.మంగళవారం



నర్సింహులపేట జిల్లా పరిషత్ పాఠశాలలో మండల విద్యాధికారి రామ్మోహన్ రావు చేతుల మీదుగా గోడపత్రిక,కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 30వ తేదీన హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు రాష్ట్ర విద్యా సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ రిపోర్ట్ లోని అసంబద్ధ అంశాలను ప్రభుత్వం అమలు పరిచినట్లయితే విద్యారంగం సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు క్రాంతికుమార్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు,సభ్యులు ఉన్నారు.

## పేదలకు వరం సిఎంఆర్ఎఫ్ సర్పంచ్ జ్యోతి

*నరసింహుల పేట ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

నిరుపేదల వరం సీఎంఆర్ఎఫ్ అని నరసింహులపేట మండలం వస్త్రం తండా సర్పంచ్ లూనావత్ జ్యోతి వాసు నాయక్ అన్నారు. మంగళవారం వస్త్రం తండా శివారు గ్యాంగ్య తండకు చెందిన దష్మి కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 30 వేల చెక్కును పంపిణీ చేసి అనంతరం వారు మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సాకారంతో అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స చేసుకున్న అనంతరం సీఎం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే రామచంద్రనాయక్ వెనువెంటనే ఆర్థిక సహాయం లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్ మాజీ ఉపసర్పంచ్ రమేష్ నరేష్ నాయక్ హేమ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# టిబి ముక్త అభియాన్‌లో భాగంగా ఆరోగ్య శిబిరం

*ఆత్మకూర్ ప్రభాతవార్త ఏప్రిల్ 21*



ఆత్మకూరు మండల కేంద్రంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు 99 రోజుల ప్రణాళికలో భాగంగా కొత్తగట్టు, మల్కాపేట గ్రామాల్లో క్షయ వ్యాధి నిర్మూలన కోసం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 56 మంది సాధారణ వైద్య పరీక్షలు చేయించుకోగా, 19 మందికి రక్తపోటు, 10 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించారు. పాత క్షయ రోగులుగా గుర్తించిన 2 మందిని పరిశీలించారు. మొబైల్ ఎక్స్ రే యంత్రంతో 32 మందికి ఎక్స్ రేలు తీసి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు నర్సింగరావు, ఆరోగ్య సహాయకులు ఖలీం, జునేద్, సాంబయ్య పాల్గొన్నారు. గ్రామ సర్పంచులు శ్రీజ, పద్మ, సహాయక నర్సులు యెల్లమ్మ, ఉమ, ఎక్స్ రే సాంకేతిక నిపుణుడు ప్రభాకర్, కార్యదర్శులు కళ్యాణి, రాజు, ఆశా కార్యకర్తలు లత, నాగమణి, సంధ్యలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ 2026 లో షైన్ ప్రభంజనం

*ఏప్రిల్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాల్లో 95.23, 95.22 పర్సన్టైల్స్ సాధించి కార్పోరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలు అందజేయడం జరిగిన షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు మూగుల రమ, అరూరి కవిత, మూగుల రమేష్‌లు సంయుక్తంగా తెలియజేశారు. సోమవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ 2026 ఫలితాలలో షైన్ జూనియర్ కళాశాల జాతీయ స్థాయి ఫలితాలు సాధించడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి జేఈ మేయిన్స్, అడ్వాన్స్‌లు మరియు నీట్లలో వారు అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్‌లో అందించడం జరుగుతుందని




తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్ మరియు ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పర్సన్టైల్ సాధించిన 2. 595.23 (260310378274), 25.95.22 (260310461749), 94.51 (260310231876), 5. !! 94.233 (210831), 3.92.38 (260310551812). 2.592.11 (260310590178), 2. 92.09 (260310265638) 3. 291.44 (260310495024) విద్యార్థులను అభినందించడం జరిగింది. వీరితో పాటుగా 28 మంది విద్యార్థులు 85.0 పర్సెన్టైల్ పైగా ఫలితాలు సాధించారని చైర్మన్ శ్రీ. మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నిరంతర పర్యవేక్షణ మరియు మోటివేషన్‌తో సాధారణ విద్యార్థులను కూడా మెరికలు తిరిగి విద్యార్థులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం వలన ఈ విజయాలు సాధించారని వారు పేర్కొన్నారు. ఈ విజయాలకు తోడ్పడిన మా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఫార్మసీ కళాశాల అధ్యాపకులను అభినందించిన వీసీ

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 21 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల "బెస్ట్ ఫార్మసీ కళాశాల'గా ఏప్రిల్ 18వ తేది హైదరాబాద్‌లోని ప్రైమ్ 9ప్లస్ మీడియా సంస్థ నుంచి



"ఎక్సెలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ అవార్డు" కు ఎంపికైనట్టు ఈ అవార్డు ను హైదరాబాద్‌లో 18వ తేదిన నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అవార్డును ప్రిన్సిపాల్ జే.కృష్ణవేణి అందుకున్నారు. వైస్ ఛాన్సలర్‌ను మర్యాద పూర్వకంగా మంగళవారం కలిసారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి బోధనా, బోధనేతర సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంతో పాటు డీన్‌ఆచార్య ఎన్.ప్రసాద్, ఆచార్య గాదె సమ్మయ్య, ఆచార్య స్వరూపరాణి, డాక్టర్ షాయెద ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అశ్వద్ధామ రెడ్డి పిలుపుతో ఆర్టీసీలో హై టెన్షన్

**ప్రభుత్వం లో మొదలైన అలజడిచర్చల ప్రక్రియ మొదలుపెట్టిన ప్రభుత్వం**

*ఏప్రిల్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

నిన్నటి వరకు జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన సమ్మె నోటీస్ కు ఎటువంటి జవాబు చెప్పని ప్రభుత్వం అశ్వద్ధామ రెడ్డి నాయకత్వంలోని జాయింట్ యాక్షన్ కమిటీ ఈ సమ్మెకు మద్దతు తెలుపుతున్నట్టు మంగళవారం మధ్యాహ్నం ప్రకటన చేయడంతో అటు యాజమాన్యంలో, ఇటు ప్రభుత్వ ప్రభుత్వంలో అలజడి మొదలైంది. తక్షణమే సమస్యలు పరిష్కరించకపోతే బుధవారం తెల్లవారి జాము నుండి జరిగే ఆర్టీసీ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఎక్కడి బస్సులు అక్కడే ఆపాలని అశ్వద్ధామ రెడ్డి నాయకత్వం లోని జేఏసీ పిలుపునివ్వడంతో ప్రభుత్వం చర్చలకు శ్రీకారం చుట్టింది. ఈ చర్చలు మంగళవారం రాత్రి వరకు జరిగిన ఎటువంటి పురోగతి లేకపోవడంతో కార్మికులు బుధవారం తెల్లవారుజాము నుండి సమ్మెలోకి వెళుతున్నట్లు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మరియు అశ్వద్ధామ రెడ్డి నాయకత్వలని జాయింట్ యాక్షన్ కమిటీలు తెలియజేశాయి. ఏది ఏమైనా ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లైన 1) ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, 2) కార్మిక సంఘాలను అనుమతించాలని, 3) 2021, 2025 పిఆర్సీలను వెంటనే ప్రకటించాలని , 4) 2017 పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని, 5) రిటైర్ అయిన కార్మికుల ఇవ్వవలసిన ఏరియర్స్ ను గ్రాడ్యుటీని మరియు వారికి రావాల్సిన డిఏ ఏరియాస్ ను వెంటనే చెల్లించాలని, 5) విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ప్రైవేటు విద్యుత్ బస్సులను వెంటనే ఎత్తివేయాలని, 6) కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తదితర అంశాలతో నేడు ఆర్టీసీ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా కార్మికుల సమ్మెకు సిద్ధమయ్యారు.



# సమ్మెలోకి ఆర్టీసీ కార్మికులు నేటి తెల్లవారుజాము నుంచి బస్సులు బంద్

**తక్షణమే కార్మిక సమస్యలు పరిష్కరించాలి ఆర్టీసీ జేఏసీ**

*ఏప్రిల్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

చర్చల పేరుతో తాత్సారం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేటి తెల్లవారుజాము నుండి సమ్మెలోకి వెళుతున్నట్లు ఆర్టిసి జేఏసీ ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొచ్చేముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఆర్టీసీ కార్మికుల ప్రధాన సమస్యలలో 1) ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2) కార్మిక సంఘాలను అనుమతించాలని, 3) 2021, 2025 పీఆర్సీలను వెంటనే ప్రకటించాలని, 4) విద్యుత్ బస్సులను ప్రభుత్వ కొనుగోలు చేయాలని, 5) ఆర్టీసీ కార్మికులపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించాలని, 6) ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో అనేకమంది కార్మికులను డిపో, డిపోలు మార్చడానికి వెంటనే మానుకోవాలని జేఏసీ డిమాండ్ చేస్తుంది. పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేస్తోంది. ప్రస్తుతం చర్చలు నడుస్తున్నాయని చర్చలు విఫలమైతే సమ్మె తప్పదని జాక్ నాయకులు తెలియజేస్తున్నారు.




# ఏజెన్సీ లో విస్తరిస్తున్న సోను సూద్ పౌండేషన్

*గంగారం ఏప్రిల్ 21,ప్రభాతవార్త*

మారుమూల ప్రాంతమైన గంగారం మండలం కోమాట్లగూడెం గ్రామానికి చెందిన సైపా సురేష్ ఆధ్వర్యంలో,ఊరిలో కోదండరామాలయం నిర్మించి, మండల ప్రజల్లో కొంత మంది యువకులతో సేవ కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తూ న్నారు అందులో భాగంగా వైద్య కమిటీ చైర్మెన్ గా ప్రతాపని శ్రీకాంత్ కొనసాగుతు, కోదండరామాలయం చైర్మెన్ గా ఉన్న సైపా సురేష్ ఆధ్వర్యంలో ఏజెన్సీ గ్రామాల్లో అత్యవసర వైద్య సదుపాయాలు లేక మెరుగైన వైద్యం కొరకు ఏరియా ఆసుపత్రి కి



తరలించాలన్న వాహనలు లేని గంగారం మండల ప్రజలకు ఫ్రీగా సేవ కమిటీ ఆధ్వర్యంలో అంబులెన్సు ను ఏర్పాటు చేసి వందల మంది, వివిధ రకాల రోగులను, మెరుగైన వైద్యం కొరకు సిటీ ఆసుపత్రికి తరలించి వారి ప్రాణాలను కాపడరు వైద్య సేవలో భాగంగా ఈ మధ్య కాలంలో ఊపిరి తిత్తుల వ్యాధి తో బాధపడుతున్న పలువురికి సోనూసూద్ పౌండేషన్ అద్వర్యం లో 60వేల విలువ గల ఆక్సిజన్ మిషన్ ను ఉచితంగా అందజేశారు, గత రెండు రోజుల నుండి గ్రామానికి చెందిన ఈసం లక్ష్మీ మ్మ తీవ్రమైన శ్వాసకోశ సమస్యతో ఇబ్బందులు పడుతుండగా, ఆమె పరిస్థితిని కుటుంబ సభ్యులు ఆలయ నిర్వాహకులకు తెలియజేయాగ ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే స్పందించి వరంగల్‌కు చెందిన ప్రేమ్ ఎంటర్‌ప్రైజెస్ వ్యాపార వేత్తలు విజయ దాలియా,దినేష్ దాలియా సహకారంతో ఆక్సిజన్ మిషన్ ను ఏర్పాటు చేసి,మంగళవారం, కోదండరామాలయం ఆలయ ప్రాంగణంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యుల సమక్షంలో ఈసం లక్ష్మీ మ్మ కి అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సైపా సురేష్ మాట్లాడుతూ, దూర ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు అవసరమైన సహాయం అందించడం మా బాధ్యత. ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రజల కష్టాల్లో కోదండరామాలయ సేవ కమిటీ అండగా తోడుగా ఉంటుందని అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సైపా రామచందర్, గ్రంథాలయ చైర్మన్ పల్లె సురేష్, కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు దుర్గం వేణు, ఉపాధ్యక్షులు గొగ్గల దిలీప్,ప్రధాన కార్యదర్శి దుర్గం కృష్ణ, పవన్ కళ్యాణ్, శోభన్ బాబు, సాగర్, భద్రయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయాలి

*గంగారం, ఏప్రిల్ 21,ప్రభాతవార్త*

మహా ఉపాధ్యాయుడు కామ్రేడ్ లెలిన్ 156వ జయంతి, సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈనెల 22న గంగారం ప్రధానకూడలిలో జరిగే జెండా ఆవిష్కరణ సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ పుల్లన్న కోరారు. మంగళవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ దేశ విముక్తి ప్రజల స్వేచ్ఛ స్వతంత్రాలకై వర్గరాహిత్య సమాజ నిర్మాణమే లక్ష్యంగా 1969 లో సిపిఐ ఎంఎల్ పుట్టకొచ్చిందని, దేశంలో జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా నాటి నుండి నేటి వరకు అనేక పోరాటాలను కొనసాగిస్తుందని, ఈ పోరాటాలలో ఎందరో అమరులయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ బూర్కా వెంకటన్న ఈసం సారయ్య జగ్గారావు సువర్ణపాక పుల్లక్క బాబి సోమన్న బుచ్చి రాములు వెంకన్న పాల్గొన్నారు.



# మూడవ రోజుకు చేరుకున్న భద్రకాళి భద్రేశ్వర్ల కళ్యాణ బ్రహ్మోత్సవాలు

భక్తులతో కిటకిటలాడిన భద్రకాళి దేవాలయం





ఏప్రిల్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు మంగళవారం నాటికి మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 0400 గంటలకు నిత్యాహ్నికం నిర్వహించి చతుస్థానార్చన జరిపి ఉదయం అమ్మవారిని మకర వాహనం పై సాయంకాలం చంద్రప్రభ వాహనం;పై ఊరేగింపు జరిపారు. భవసాగరంలో కొట్టుమిట్టాడుతున్న జీవులను కోరికలు పట్టి పీడిస్తూంటాయని మకర వాహనం మీద సేవిపంబడుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల ఈ సంసార సాగరం నుండి తరింపబడతామని అలాగే మన మనస్సును ప్రేరేపిస్తాడు చంద్రుడు. చల్లదనానికి ప్రతీక చంద్రుడు. చంద్రప్రభవాహనం మీద సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల మనస్సుకు స్వాంతన లభిస్తుంది. స్వాంతచిత్తుడైన జీవుడికి సాధనలో సంపత్తి కలిగి ఇహపర సౌఖ్యాలతో వర్ధిల్లుతాడని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. మంగళవారం శంకర జయంతి సందర్భముగా ఉదయం ఉషకాలార్చన పూర్తయిన అనంతరం జగద్గురు శంకరాచార్య జయంతిని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ. ఓ రామల సునీత, ధర్మకర్తలు మయూరి రామేశ్వర్రావు, ఓరుగంటి పూర్ణచందర్, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మంగళవారం కార్యక్రమాలకు ఉభయదాతలుగా హనుమకొండ జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా మరియు మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ నాగుర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పూజానంతరం అతిథులకు అమ్మవారి శేషవస్త్రములు బహూకరించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా అధ్యక్షులు నాగవెల్లి సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు కురిమిల్ల రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల రమేష్, కోశాధికారి శ్రీరాముల నరేందర్ మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి అభిషేకం అనంతరం మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు. తదుపరి ఆలయానికి విచ్చేసిన అశేష భక్త జనావళికి దాదాపు వెయ్యి మందికి నాయీ బ్రాహ్మణ కులసంఘం వారు అన్నప్రసాద వితరణ చేశారు. . శివకళ్యాణ రాయబారంపై ప్రఖ్యాత సంస్కృత పండితులు, సరస భాషణ భూషణులు బ్రహ్మశ్రీ గోరుగంతు భాస్కరవెంకట సుబ్రహ్మణ్య శర్మ, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా మరియు ప్రసిద్ధ సంస్కృత పండితులు రాయప్రోలు వెంకట సత్యకామేశ్వర శర్మ, పిఠాపురం, కాకినాడ జిల్లా నిర్వహించిన శివకళ్యాణ రాయబార ఘట్టం ఆహూతులను అలరించింది. ఈ ఘట్టాన్ని తిలకించిన భక్తులు కైలాసంలో ఉండి శివపార్వతుల కళ్యాణ రాయబారం నిర్వహిస్తున్న చందంగా ఒక అద్భుతమైన అనుభూతికి లోనయ్యారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది. రేపు అనగా దివి: 22042026 బుధవారం రోజున సాయంకాలం జరుపబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణమునందు పాల్గొనగోరు (పాల్గొనదలచిన) భక్తులు రూ 516/లు దేవస్థానము నందు చెల్లించి రశీదు పొందగలరు. కళ్యాణములో పాల్గొన్న భక్తులకు శేషవస్త్రములు, ప్రసాదములు అందజేయబడును

# మాటతప్పని మడిమతిప్పని ఎమ్మెల్యే

రాయపర్తి ప్రభాతవార్త వార్త ఏప్రిల్ 21

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తమసొంత నిధులతో ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీ మేరకు పాలకుర్తి ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారని రాయపర్తి టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పీరని ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ యువత టెక్నాలజీకి అనుగుణంగా తయారవ్వాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ ఇస్తున్నారని అన్నారు. బేసిక్ కంప్యూటర్, ఎంఎస్ విండోస్, ఫైల్ మేనేజ్‌మెంట్, ఇంటర్నెట్, డిజిటల్ ట్రైనింగ్, తెలుగుఇంగ్లీష్ టైపింగ్, ఎంఎస్ ఆఫీస్ వర్డ్, ఎక్సెల్,



పవర్ పాయింట్ కోర్సులు నిర్వహిస్తారని తెలిపారు. నేటి నుండి విడతల వారీగా బ్యాచ్‌లుగా శిక్షణ ఉంటుందని, వేసవిలో సమయాన్ని వృథా చేయకుండా విద్యార్థులంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకొని గొప్ప అవకాశాలు అందిపుచ్చుకోవాలని ప్రవీణ్ పిలుపునిచ్చారు. అట్టి కార్యక్రమంలో ఆసక్తి కలిగిన యువత పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల ఏప్రిల్ 21 (ప్రభాత వార్త )



పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతానని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) ఏర్పాటుకు సంబంధించి భూమిని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరకాల ప్రాంత యువతకు నైపుణ్య అభివృద్ధి అవకాశాలను పెంచేందుకు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ కీలకంగా మారుతుందని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణ అందించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణం ద్వారా పరకాల పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందుతుందని అన్నారు. అలాగే పరకాల పట్టణాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతున్నామని, అందులో భాగంగానే రాజుపేట సమీపంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి, ఏటీసీ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పరకాల పట్టణ అభివృద్ధికి, యువతకు నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా ఏటీసీ ఉపయోగపడుతుందని అన్నారు. అంతకముందు ఎస్సీ, బీసీ వెల్ఫేర్ హాస్టల్ ను ఆకస్మికంగా తనకి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో(04)వ్యక్తులు జైలు శిక్ష

ఏప్రిల్21(ప్రభాతవార్త)కాజిపేట్ మండల్

కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, పి. వెంకన్న, ఆధ్వర్యంలో (11) ముగ్గురు వ్యక్తులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వ్యక్తులు పట్టుపడగా అందులో (04) నలుగురికి మొతాదు కు మించి మద్యం సేవించిగా వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుగా(04)వ్యక్తులనీ1)నూనావత్. సంతోష్ తండ్రినర సింహ, 2)తేజవత్. మోహన్ తండ్రి సోమ్లు 3)ఇమ్మడి. రాజు తండ్రి సారయ్య, 4)రాయరాకుల. ఓదెలు తండ్రి మల్లయ్య కు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్, రాజశేఖర్ రెడ్డి రెండు రోజుల జైలు శిక్ష విధించగా వారిని హుజురాబాద్ సబ్ జైలుకు పంపించారు

# మానవత్వాన్ని చాటుకున్న తోటి మిత్రులు

ఏప్రిల్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం అన్నట్లు, చిన్ననాటి స్నేహితులు మానవతత్వాన్ని చాటి తోటి మిత్రుని కుటుంబాన్ని ఆదుకున్న వైనం. వివరాల్లోకి వెళితే మల్కాపూర్ గ్రామానికి చెందిన కంగర్ల రమేష్, పిచరా గ్రామానికి చెందిన వీరేందర్ ఇటీవల మరణించగా, వారితో కలిసి చదువుకున్న తోటి మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించి, వారి ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బోగి కుమార్, వొద్దుల కుమార్, కనకయ్య, బురుక శ్రీనివాసులు తదితర మిత్రులు కలిసి సహాయ సహకారాలు అందిస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. మిత్రుల ఈ సహృదయ చర్యకు స్థానికులు అభినందనలు తెలిపారు.

# సమ్మెలోకి ఆర్టీసీ కార్మికులు నేటి తెల్లవారుజాము నుంచి బస్సులు బంద్

తక్షణమే కార్మిక సమస్యలు పరిష్కరించాలి ఆర్టీసీ జేఏసీ

ఏప్రిల్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:చర్చల పేరుతో తాత్సారం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేటి తెల్లవారుజాము నుండి సమ్మెలోకి వెళుతున్నట్లు ఆర్టిసి జేఏసీ ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కొచ్చేముందు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఆర్టీసీ కార్మికుల ప్రధాన సమస్యలలో 1) ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2) కార్మిక సంఘాలను అనుమతించాలని, 3) 2021, 2025 పీఆర్సీలను వెంటనే ప్రకటించాలని, 4) విద్యుత్ బస్సులను ప్రభుత్వ కొనుగోలు చేయాలని, 5) ఆర్టీసీ కార్మికులపై పెరుగుతున్న పని భారాన్ని తగ్గించాలని, 6) ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో అనేకమంది కార్మికులను డిపో, డిపోలు మార్చడానికి వెంటనే మానుకోవాలని జేఏసీ డిమాండ్ చేస్తుంది. పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేస్తోంది. ప్రస్తుతం చర్చలు నడుస్తున్నాయని చర్చలు విఫలమైతే సమ్మె తప్పదని జాక్ నాయకులు తెలియజేస్తున్నారు

# నీటి సరఫరా పునరుద్ధరణ, కాలనీవాసుల కృతజ్ఞతలు



పరకాల ఏప్రిల్ 21 (ప్రభాత వార్త

)పరకాల పట్టణంలోని 16 వ వార్డు పరిధిలో గత ఐదు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయి కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని మంగళవారం స్థానికులు మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బండి శ్రీధర్ కు తెలపగా ఆయన వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందితో యుద్ధప్రతిపాదికన పైపు లైన్ మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించారు. ప్రస్తుత వేసవికాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, నిర్దేశించిన సమయంలో తాగునీరు పంపిణీ చేయాలని సూచించారు. సమస్యను వెంటనే పరిష్కరించి నీటి కష్టాలను తీర్చినందుకు కాలనీ ప్రజలు స్థానిక కౌన్సిలర్ బండి శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 16వ నాయకులు. ఐలపెల్లి స్వామి, బండి రాజు. గోవింద ఉపేందర్. మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు ,పాల్గొన్నారు

# పార్టీ ఆవిర్భావానికి తరలిరావాలి

పరకాల ఏప్రిల్ 21( ప్రభాత వార్త )



ఈనెల ఏప్రిల్ 25వన మేడ్చల్ జిల్లాలోని మునీరాబాద్ లోని అద్వయ కన్వెన్షన్ లో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్తగా ఏర్పాటు చేసే రాజకీయ పార్టీ ఆవిర్భావ వేడుకలకు తరలిరావాలని జాగృతి నియోజకవర్గ ఇన్చార్జ్ బొచ్చు రాజు స్వేరో ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సామాజిక తెలంగాణ ధ్యేయంగా మహిళలు విద్యార్థులుయువకులకు పెద్దపీట వేస్తూ నీళ్ల నిధులు నియామకాలు గత ప్రభుత్వంలో మనకు సంపూర్ణంగా అందలేదు కాబట్టిప్రశ్నించు ,పోరాడు పరిష్కరించుఅనే నినాదంతో పోరాటం చేసే దిశగా కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేస్తున్న సందర్భంగా పార్టీ పెట్టకముందే పెద్ద ఎత్తున బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ,పార్టీ నుండి పెద్ద ఎత్తున తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో కండువా కప్పుకుని జాగృతిలో చేరారన్నారు. .తెలంగాణ జాగృతి సంస్థ స్థాపించినప్పటి నుండి గత 20 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో కవిత జాగృతి సంస్థ ద్వారా అనేక ఉద్యమాలు పోరాటాలు సేవా కార్యక్రమాలు చేసి తెలంగాణ మలిదశ ఉద్యమంలో తనదైన ముద్ర వేసుకొని రాష్ట్ర ఆవిర్భావంలో తన పాత్ర చాలా గొప్పదని, తెలంగాణ ప్రజానీకానికి తెలుసు కానీ గత పాలకులు తెలంగాణను నిర్లక్ష్యం చేసి నీళ్ల నిధులు నియామకాలు సక్రమంగా అమలు చేయక కవిత మరో ఉద్యమాన్ని చేపట్టే దిశగా నేడు సామాజిక తెలంగాణ ఏర్పాటు దిశగా రాష్ట్రంలో ఇంటి పార్టీని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేసిన క్రమంలో తెలంగాణ లోని సబ్బండ వర్గాల ప్రజల ఆశీర్వాదం ఉండాలన్నారు. ఏప్రిల్ 25 న కొత్తగా ఏర్పాటు చేసే రాజకీయ పార్టీ ఆవిర్భావ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చి కొత్త పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు.